ANDHRA JYOTHI, VIJAYAWADA. Regd. No. HW/34

★★★★ Telephones : 74212. 74343

ఆంధ్రజ్యోతి

123613

సంపుటి 17 సంచిక 348 | విజయవాడ, జూన్ 23, 1977 గురువారం | 6 పేజీలు 30 పైసలు

శాసన సభ్యులందరిలోకి పిన్న

గ్వాలియర్, జూన్ 22— 320 మంది సభ్యులుగల మధ్య ప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికలలో భైండ్ జిల్లాలోని లహార్ నియోజకవర్గం నుంచి జనతా పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన శ్రీ రామ శంకర్ సింగ్ వయస్సు కేవలం 25 సంవత్సరాల, రెండు మాసాలు మాత్రమే.

శాసన సభ్యులందరిలోకి ఈయనే చిన్నవాడు.

ఢిల్లీలో వ్యవసాయ ప్రదర్శనం

న్యూఢిల్లీ, జూన్ 22— ఇక్కడ విజ్ఞానదాయకమైన ఒక వ్యవసాయ ప్రదర్శనము నేల రోజులపాటు నిర్వహింపబోతున్నారు. దీన్ని భారతీయ వాణిజ్య ప్రదర్శన సంస్థవారు ఏర్పాటు చేస్తున్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన నాటినుంచి వ్యవసాయంలో, వ్యవసాయ ఆధారమైన పరిశ్రమలలో ఇండియా సాధించిన అద్భుత పురోభివృద్ధిని ఈ ప్రదర్శన ప్రస్ఫుటం చేస్తుంది. వివిధ రకాల వ్యవసాయక, ఆటవిక ఉత్పత్తులు ప్రదర్శితమౌతాయి. వ్యవసాయానికి ఉపయోగించే యంత్రాలు, ఇతర సాధనాలు, భూసార పరిరక్షణకు, అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను వివరించే పటాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు వంటి వ్యవసాయోపకరణాలు ఈ ప్రదర్శనంలో వుంటాయి.

జాడ తెలియని రైల్వే ఉద్యోగి కుటుంబం

లక్నో, జూన్ 22— రైల్వే ఉద్యోగి శ్రీ రాంసింగ్ తన కుటుంబం కోసం విస్తృతంగా వెదుకుతున్నారు. శ్రీ రాంసింగ్ కుటుంబంలో ఆయన భార్య, నలుగురు పిల్లలు, వృద్ధులైన తలిదండ్రులు, నలుగురు చెల్లెళ్ళు, తమ్ముడు వున్నారు.

1974 రైల్వే సమ్మె సందర్భంగా అరెస్టయి మూడేళ్ళపాటు కారాగారవాసం అనుభవించి బయటికి వచ్చినప్పటినుంచి ఆయన తన కుటుంబం జాడ తెలుసుకోవడం కోసం ప్రయత్నిస్తున్నట్టు ఈ రైల్వే ఉద్యోగిని సంఘం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

యూపీలో రైల్వే పాయింట్స్‌మెన్‌గా ఉద్యోగం చేస్తున్న శ్రీరాంసింగ్ 1974 మే నాలుగవ తేదీన సరిహద్దు భద్రతా దళం అరెస్టు చేసింది. ఆ తర్వాత 1977 మే 26న జనతా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన విడుదలయ్యాడు. ఈ మధ్యకాలంలో ఆయనను దేశం నాలుగు దిక్కుల వైపుకు వుండారు.

విస్రవారా రైల్వే కాలనీలో వుంటున్న శ్రీ రాంసింగ్ కుటుంబాన్ని 1974 మేలో ఆయన అరెస్టు అయిన తర్వాత, అలహాబాద్‌లో ఇంటి నుంచి బహిష్కరించినట్టు పత్రికా ప్రకటనలో తెలిపారు.

పలు భాగాల మిశ్రమ బడ్జెట్

న్యూఢిల్లీ, జూన్ 22— హెచ్. [illegible], కార్మిక బడ్జెట్టు. "కాంగ్రెసు, [illegible], జనసంఘ్, సోషలిస్టు, [illegible] తీరు రాష్ట్రాలలో తయారుచేసి, [illegible] చెబితే గాంధి టోపీపెట్టిన [illegible] కేంద్ర మంత్రి శ్రీ హేంద్రదేశాయ్ కన్న వస్తాం [illegible]

"ఆలోచి దేశప్రజలను మోసం చేయగలదని నాకు భావించడం లేదు"వి. పారణ బడ్జెట్ పై లోక్ సభలో మాట్లాడుతూ హర్షధ్వానాల మధ్య శ్రీ హేంద్రదేశాయ్ అన్నారు.

తమ సహచరుడు శ్రీ పి. మధ్రహ్మణ్యం అడ్డ వ్యతిరేక పార్టీ బడ్జెట్టు అనడం జనతా పార్టీ సభ్యులకు ఇష్టంలేకపోయింది. జనతా అలంకార వస్తువుగా దరిచేరిన కాంగ్రెసు కరిచాం అని జనతా సభ్యుడు అనడం, ఒక కోణంనుంచి చూచి చెప్పడమే అవుతుంది. కాని అన్ని కోణాల నుంచి చూచిన దానిపై ఆధారపడి ఉంది అని శ్రీ హేంద్రదేశాయ్ అన్నారు.

ప్రేమయాత్రలో ఇడీ అమీన్

న్యూయార్క్, జూన్ 22— ఇటీవల కొన్ని రోజులుగా అదృశ్యమైన ఉగాండా అధ్యక్షుడు ఇడీ అమీన్ క్షేమంగా వున్నారని తన భార్యతో కలసి ఉగాండా పశ్చిమ ప్రాంతంలో ప్రణయ విహారం జరుపుతున్నారని కొలంబియా బ్రాడ్ కాస్టింగ్ సంస్థ నిన్న రాత్రి వెల్లడించింది.

ఆ సంస్థ విలేకరి శ్రీమతి అడ్రీ జూన్ హైలర్ అమీన్‌తో కెలిబోనులో మాట్లాడి ఈ వార్త సంపాదించారు. 1976 ఆగస్టులో సారా అనే అమెను అమీన్ పెళ్ళాడారు పాపం ఇంతకాలంగా ఈ ప్రేమయాత్రకు ఆయనకు తీరిక చిక్కలేదట.

తన పై గత వారంలో హత్యా ప్రయత్నాలు జరిగినట్టు ప్రచారమైన వార్తలు నిజంకాదని. కొద్ది కాలంపాటు ఇలా మరుగున పడివుండి ధైర్యంతో సుఖంగా గడుపుతున్నానని, త్వరలో ఈ స్వల్పకాలం నుంచి వచ్చి పనిచేస్తానని ఆఫ్రికా లక్ష్య సాధనకు పోరాటం కొనసాగిస్తానని అమీన్ చెప్పారు.

శాసనమండలిలో ఛలోక్తులు

హైదరాబాద్, జూన్ 22 [illegible] శాసనమండలిలో ఒక సందర్భంలో మంత్రికా విలేకరుల గ్యాలరీలో నిమ్మచ్చి పోయిన సంగతి అగిపోవడంతో చికటి అలుముకుంది.

అప్పుడు జనతాపార్టీ ఉపనాయకుడు శ్రీ ఎల్. ఎన్. రాజు చురకత్తిగా "అయ్యయ్యోనిద్రి రిద్దుచేసినా పత్రికలవారికి చీకటిలో వుంటాడు" అన్నారు.

అధికారభాషా సంఘం సిఫారసుల అమలుకు చర్యలు

శాసనమండలిలో విద్యామంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22— అధికార భాషా సంఘాన్ని త్వరలో పునర్నిర్మించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని విద్యా మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నేడు శాసనమండలిలో తెలియజేశారు.

శ్రీ డి. శివరామరాజు స్వదాన ప్రశ్నపై వచ్చిన పెక్కు అనుబంధ ప్రశ్నలకు శ్రీ కృష్ణారావు సమాధానమిస్తూ, అధికార భాషా సంఘం కాలాన్వితిక నివేదికలో చేసిన సిఫారసుల అమలుకు చర్యలు తైకొంటున్నట్టు కూడా మంత్రి వెల్లడించారు.

శ్రీ మాధవరావు చేసిన అనుబంధ ప్రశ్నకు జవాబిస్తూ, త్వరలో 200 తెలుగు టైపు రైటర్లు రానున్నాయని, తెలుగు లైనో మిషన్లు రూపొందించడం జరిగుతుందని శ్రీ కృష్ణారావు చెప్పారు.

అధికార భాషాసంఘం పదవీకాలాన్ని తక్షణంలో నిర్ణయించినందున, సంఘాన్ని పునర్నిర్మించడం సాధ్యం కాకపోవచ్చునని శ్రీ వి. పి. రామచంద్రరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆయన అధికార భాషా సంఘం సభ్యుడు.

దీనికి సంబంధించి తక్షణపరమైన అంశాలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోగలనని మంత్రి చెప్పారు.

తెలుగు భాషపై అనక్తి, అనుభవం ప్రాతిపదికపై సంఘంలో సభ్యులను నియమించామని మంత్రి. సర్వశ్రీ పాలడుగు వెంకటరావు, రామబ్రహ్మం, డి. శివరామరాజులతో పాటు నలుగురు సభ్యులకు జవాబుగా చెప్పారు. సంఘం అధ్యక్షునిగా శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యను నియమించడాన్ని మంత్రి సమర్థించారు.

పదవీ కాలం ముగియడానికి కొద్దిగా ముందే శ్రీ వావిలాల రాజీనామా చేసినట్టు శ్రీ కృష్ణారావు తెలిపారు.

సంఘం కాలాన్వితిక నివేదిక ఎంతో విలువైనదన్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యదర్శి హోదాలో సంఘానికి పూర్తి కాలపుకార్యదర్శిని నియమించాలని సంఘం చేసిన సిఫారసు పరిశీలనలో వుందని మంత్రి చెప్పారు.

శ్రీ ఎల్. ఎస్. రాజు, శ్రీ వేణుమాధవులు కూడా అనుబంధ ప్రశ్నలు వేశారు.

కృత్రిమ మూత్రపిండాల మార్పిడి కేంద్రాన్ని స్థాపించడానికి ఎది అనుకూలమైనదో ఆలోచిస్తుందని ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు, శ్రీ పి. ఎల్. ఎస్. రాజుకు జవాబుగా చెప్పారు.

శ్రీ చెంగల్ రెడ్డి అనుబంధ ప్రశ్నలకు ఆయన జవాబిస్తూ, హైదరాబాద్‌లో అటువంటి కేంద్రం ఏర్పాటుకు కృషి జరుగుతున్నదని చెప్పారు. విజయవాడలో నకిలీమందుల ఉత్పత్తికి సంబంధించిన కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని శ్రీ రాజమల్లు చెప్పారు.

ఈ సందర్భంగా వారు అరెస్టయి, ఆ తర్వాత కోర్టు ఉత్తర్వు వల్ల విడుదలయ్యారని మంత్రి వెల్లడించారు.

విజయవాడలోని ఆ సంస్థమంది పాల్పడినట్టు చేసిన మందుల వివరాలను మంత్రి తెలిపారు.

దొంగ మందుల గురించి అధికారులను హెచ్చరించామని. అటువంటి నేరస్తులకు లైసెన్సులు సస్పెండ్ చేయడానికి ఇప్పటికే చర్యలు తైకొన్నామని శ్రీ పి. వెంకటరావు, తదితరుల ప్రశ్నలకు జవాబిస్తూ మంత్రి తెలియజేశారు.

చైర్మన్ శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య అధ్యక్ష స్థానంలో వున్నారు.

లోకంతీరు

"మసపూళ్లో పది కాలేజీలుపుంటే వీడు ఎనిమిది అప్లికేషన్లే పట్టుకు వచ్చాడేమిటి ?"

"ఆ రెండూ ఆడపిల్లల కాలేజీలు !"

జైళ్ల విధానం సంస్కరణపై కేంద్ర ప్రభుత్వం పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 22— జైళ్ళ విధానంలో సంస్కరణలు ప్రవేశపెట్టే విషయం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నదని, అయితే ఈ విషయంలో తుదినిర్ణయం ఇంకా తైకొనవలసి వుందని హోం మంత్రి శ్రీ సరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఆత్యయిక స్థితికాలంలో మహిళా రాజకీయ ఖైదీలపట్ల ప్రవర్తించిన తీరు, జైళ్ళ విధానంలో సత్వర సంస్కరణల అవసరతపై శ్రీ సరణ్‌సింగ్ పెక్కు ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

"ఆలోచి దేశప్రజలను మోసం చేయగలదని నాకు భావించడం లేదు"వి. పారణ బడ్జెట్ పై లోక్ సభలో మాట్లాడుతూ హర్షధ్వానాల మధ్య శ్రీ హేంద్రదేశాయ్ అన్నారు.

తమ సహచరుడు శ్రీ పి. మధ్రహ్మణ్యం అడ్డ వ్యతిరేక పార్టీ బడ్జెట్టు అనడం జనతా పార్టీ సభ్యులకు ఇష్టంలేకపోయింది. జనతా అలంకార వస్తువుగా దరిచేరిన కాంగ్రెసు కరిచాం అని జనతా సభ్యుడు అనడం, ఒక కోణంనుంచి చూచి చెప్పడమే అవుతుంది. కాని అన్ని కోణాల నుంచి చూచిన దానిపై ఆధారపడి ఉంది అని శ్రీ హేంద్రదేశాయ్ అన్నారు.

రంగరాయ వైద్య కళాశాల స్వాధీనం

అసెంబ్లీలో బిల్లు ప్రతిపాదనకు అనుమతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22 — కాకినాడలోని రంగరాయ వైద్య కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటం గత ఎప్రిల్ 29 న లేదన జారీచేసిన ఆర్డినెన్స్ స్థానే బిల్లును ప్రతిపాదించడానికి, నేడు రాష్ట్ర శాసనసభ వైద్య ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ కె. రాజమల్లుకు అనుమతి ఇచ్చింది.

వైద్య కళాశాలను నిర్వహించడానికి ప్రభుత్వం 1977-78 సంవత్సరానికి రెండు లక్షల రూపాయలు మంజూరు చేసింది. వైద్య కళాశాల యాజమాన్య వర్గానికి, నష్టాన్ని చెల్లించవలసిన అవసరత ప్రభుత్వమే భరిస్తుంది.

"కిస్సాకుర్సీకా" చిత్రం అదృశ్యమైన తీరుపై దర్యాప్తు తుది ఘట్టానికి చేరిక

న్యూఢిల్లీ, జూన్ 22—"కిస్సా కుర్సీకా" చిత్రం అదృశ్యమైన తీరుమీగురించి కేంద్ర నేరపరిశోధన విభాగం జరుపుతున్న దర్యాప్తు ప్రస్తుతం తుదిమజిలీలో వుంది.

పిర్యాదులోపల పిల్లవుంటినట్టుగూచించే లేబర్‌తోపాటు కాలీ డబ్బాలను గురగావ్‌లోని మారుతీ ఫ్యాక్టరీ ఆవరణపై గత నెలలో జరిపిన దాడులలో స్వాధీనం చేసుకోవడం జరిగింది.

తగులబెట్టడం ద్వారా ఆ పరిణామ నాశనం చేసినట్టు అనిపించిన పాడ్యధారాల పలన వెల్లడయిందని కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రి శ్రీ ఎల్. కె. అద్వాని నేడు తెలియజేశారు.

శ్రీ కున్వర్ లాల్ గుప్తా (జనతా) అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు మంత్రిసమాధానమిస్తూ, ఎంత పెద్దవారికీదీనితో సంబంధం వున్నా, దీనివిషయంగురించి పూర్తిగా జరిపిస్తామని లోకసభకు హామీ ఇచ్చారు.

మరొక ప్రశ్నకు జవాబుగా, రాజకీయ కారణాల కోసం పరిపాలనా పరిశ్రమకు చెందిన వారు ఇంకా ఇబ్బందులను ఎదుర్కొంటోరని ఈ సందర్భంగా పెద్దాయన విధానాన్ని సమీక్షించడం జరుగుతున్నదని శ్రీ అద్వాని చెప్పారు.

ఉయ్యూరు సంఘటనకు బాధ్యులపై కఠిన చర్య

—అసెంబ్లీలో ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22 — ఉయ్యూరులో ఈనెల 18 వ తేదీన ఒక జాబితా గృహంపై పోలీసులు జరిపిన దాడిలో ఐత్తల రామయ్య అనే అరవై సంవత్సరాల వృద్ధుని మృతికి దారితీసిన సంఘటనపై జరుగుతున్న న్యాయవిచారణపూర్తయిన తరువాత, బాధ్యులైన వ్యక్తులపై కఠినచర్య తీసుకోవడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసనసభలో హామీ ఇచ్చారు.

ప్రశ్నోత్తరాల సమయం తర్వాత శ్రీయుతులు ఓంకార్, ఎం. నాగిరెడ్డి, వంకా సత్యనారాయణ 329 నిబంధనకింద చేసిన ప్రస్తావనపై ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేస్తూ సంఘటన వివరాలు సభకు తెలిపారు.

జిల్లా కలెక్టరు, పోలీసు సూపరింటెండెంట్ సంఘటనపై జరిగిన ప్రాంతానికి వెంటనే వెళ్ళి శాంతి, భద్రతలు కాపాడడానికి చర్యలు తైకొన్నారని. ప్రస్తుతం ఉయ్యూరులో ప్రశాంతత వెంకొన్నదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

మృతుని కుటుంబానికి అయిదు వందల రూపాయల విరాళం ఇచ్చారని కూడా ఆయన చెప్పారు.

హిమాచల్ ప్రదేశ్‌కు జనతా ప్రభుత్వం

ముఖ్యమంత్రిగా శ్రీ శాంత కుమార్ ప్రమాణస్వీకారం

సిమ్లా, జూన్ 22— హిమాచల్ ప్రదేశ్ మొదటి జనతా ముఖ్యమంత్రిగా శ్రీ శాంత కుమార్ నేటిఉదయం ఇక్కడ రాజభవన్‌లో నిరాడంబరంగా జరిగిన ఉత్సవంలో పదవీ ప్రమాణస్వీకారం చేశారు.

గవర్నర్ శ్రీ అమీమద్దీన్ అహ్మద్‌ఖాన్ ఆయనచేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు.

రాజన్ కేసులో ఏడుగురు పోలీసు అధికార్లపై హత్యానేరారోపణ

కోడికోడ్, జూన్ 22—రాజన్ హత్య కేసులో నిందితులైన మొత్తం ఏడుగురు పోలీసు అధికారులను నేడిక్కడ చీఫ్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచారు. రెండువందల పుటలకుపైగల చార్జిషీటు పత్రాలను వారికి అందచేశారు.

ఈ కేసుపై, ఇద్దరు మాద్దాయిలు పెట్టుకొన్న బెయిల్ దరఖాస్తులపై విచారణను మేజిస్ట్రేట్ శ్రీ ఎన్. కనకదాసు రేపటికి వాయిదా వేశారు.

సస్పెండ్ చేసిన పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు పురిక్కోడన్ నారాయణన్ మొదటి ముద్దాయిగా వున్నాడు. ముగ్గురు నిందితులు ఇండియన్ పోలీసుసర్వీసుకు చెందినవారు. వారు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ హోదానో, పోలీసు సూపరింటెండెంట్ హోదానో కలిగివున్నారు.

ఇక్కడికి మమారు 75 కిలోమీటర్ల దూరంలోవున్న తక్కాయంత్రాంతి పోలీసు శిబిరంలో క్రిందటి సంవత్సరం మార్చిరెండున రాజన్ అనే ఒక ఇంజనీరింగ్ విద్యార్థిని తట్టవిరుద్ధంగా కస్టడీలో వుంచి హత్యచేసినట్లుగా ఈ పోలీసు అధికార్లు అందరిపై నేరారోపణ చేశారు.

ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలు నెరవేర్చడానికై జనతా ప్రభుత్వాల కృషి

—పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ ఆశాభావం

న్యూఢిల్లీ, జూన్ 22— వివిధ రాష్ట్రాలలో ఏర్పాటులవుతున్న జనతా ప్రభుత్వాలు ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలను నెరవేర్చడానికి తక్షణ చర్యలు తీసుకోవడం ప్రారంభిస్తాయని కాగల భావిస్తున్నట్టు జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ నిన్న చెప్పారు.

జనతా పార్టీ మంత్రుల జీవితాలు నిరాడంబరంగా వుంటాయని భావిస్తున్నట్టు కూడా శ్రీ చంద్రశేఖర్ చెప్పారు. ప్రభుత్వం పెట్టే బడ్జెట్లపై సమర్థమైన తనిఖీ వుంటుందని, ప్రభుత్వ వనరుల దుర్వినియోగం జరగదని ఆయన అన్నారు.

జనతా పార్టీ అధ్యక్షుడు 'సమాచార్' విలేకరితో మాట్లాడుతూ, వివిధ రాష్ట్రాలలో జనతా లెజిస్లేటివ్ పార్టీల నాయకులను, తమ మంత్రివర్గ సభ్యులను ఎన్నుకొనే స్వేచ్ఛ వుంటుందని చెప్పారు. అయితే, ఆ జాబితా కేంద్రం ఆమోదం పొందాలన్నారు.

అన్ని రకగతులకు ప్రాతినిధ్యం వుండడానికి హామీగాను, అవాంఛనీయ వ్యక్తి మంత్రి కాకుండా వుండడానికి హామీగాను అది అవసరమని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు.

రాష్ట్ర లెజిస్లేటర్ సభ్యులు తమ నాయకుని స్వేచ్ఛగా, ప్రజాస్వామిక సూత్రాలపై ఎన్నుకోవడం ఇదే మొదటినాయకుడు అని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

అందువల్ల ప్రజాస్వామ్యం మరింత పటిష్ఠం కావడానికి తోడ్పడుతుందా, పార్టీ సభ్యుల మధ్య సహకారం, సమన్వయ వాతావరణం తీసుకురావడానికి కూడా తోడ్పడుతుందని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు.

నేడే యు.పి. ముఖ్యమంత్రిగా శ్రీ రామ నరేష్ యాదవ్ ప్రమాణ స్వీకారం

లక్నో, జూన్ 22— ఉత్తర ప్రదేశ్ జనతా లెజిస్లేటర్ పార్టీ నాయకుడుగా ఎన్నికైన శ్రీ రామ్ నరేష్ యాదవ్ ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణ స్వీకారంచేస్తారు.

శ్రీ యాదవ్ ఎన్నిక కాగానే, గవర్నర్ డాక్టర్ ఎం. చెన్నారెడ్డికి ఆ విషయం తెలియజేయడం జరిగింది.

నేడు నలుగురు, అయిదుగురు క్యాబినెట్ మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేయగలరని శ్రీ యాదవ్ చెప్పారు.

ఉత్తరప్రదేశ్ 10వ ముఖ్యమంత్రిగా శ్రీ యాదవ్ వుండగలరు.

నేడే బీహార్‌లో జనతా ప్రభుత్వం ఏర్పాటు

పాట్నా, జూన్ 22— శ్రీ కర్పూరీ ఠాకూర్ నాయకత్వాన బీహార్‌లో జనతా పార్టీ మంత్రివర్గం నేడు ప్రమాణ స్వీకారం చేస్తుంది.

ప్రభుత్వ కార్యదర్శుల సంఖ్య ఆరుకు తగ్గింపు

న్యూఢిల్లీ, జూన్ 22— ప్రభుత్వ కార్యదర్శుల సంఖ్యను ఇటీవల ఆరుకు తగ్గించినట్టు శ్రీ కె. మల్లన్న ప్రశ్నకు హోం మంత్రి శ్రీ సరణ్‌సింగ్ ఇచ్చిన లిఖిత పూర్వకమైన సమాధానంలో పేర్కొన్నారు.

వారుతీ సంస్థకు ఓ. ఎన్. జి. సి. కాంట్రాక్టుపై సి. బి. ఐ. దర్యాప్తు

న్యూఢిల్లీ, జూన్ 22 — ట్రక్కు ట్రాక్టర్ల కొనుగోలుకై పెట్రోలు, సహజ వాయువుల సంస్థ గత సంవత్సరం "మారుతీ హెవీ వెహికిల్స్ సంస్థ"కు 73 లక్షల రూపాయల కాంట్రాక్టు ఇవ్వడంపై కేంద్ర నేరపరిశోధన సంస్థ దర్యాప్తు జరుపుతున్నదని నిన్న లోకసభలో వెల్లడించారు.

డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి చేసిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు, దానిపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రవీంద్రవర్మ సమాధానమిస్తూ, "దీనిని బాలా [illegible]" గా అభివర్ణించారు. దీనిలో [illegible] అనేక తప్పులున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని సి.బి.ఐ చే అప్పచెప్పి పరిగా దర్యాప్తు చేయించాలని తమ ప్రభుత్వం భావించిందని శ్రీ వర్మ వెల్లడించారు.

కేంద్ర పెట్రోలియం, రసాయనాలు, ఎరువుల శాఖల మంత్రి శ్రీ బహుగుణ తరపున శ్రీ రవీంద్రవర్మ పై సమాధానాలు చెప్పారు.

"విదేశీ కంపెనీల నుంచి ట్రక్కు ట్రాక్టర్లను మారుతీ సంస్థ దిగుమతి చేసుకున్న విషయం వాస్తవం కాదా? మారుతి సంస్థకు విదేశీ మారక ద్రవ్యం చెల్లించిన విషయాన్ని సి. బి. ఐ. దర్యాప్తు జరుపుతుందా?" అని డాక్టర్ స్వామి ప్రశ్నించారు.

అందుకు మంత్రి శ్రీ రవీంద్రవర్మ సమాధానమిస్తూ, ఎక్కడ తెలిసిన సమాచారాన్ని కూడా దర్యాప్తులో చేర్చడం జరుగుతుందని చెప్పారు.

ముఖ్యమంత్రి రాజీనామా కై శ్రీ సి. వి. కె. రావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22— ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుపై కొన్ని ఆరోపణలు వచ్చిన దృష్ట్యా వెంటనే ఆయన పదవికి రాజీనామాచేసి, తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవని రుజువు చేసుకోవాలని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ పి. వి. కె. రావు నేడు శాసనసభలో విజ్ఞప్తిచేశారు.

ఆయన నిష్కళంకుడని రుజువైతే తిరిగి ఎదని చేపట్టవచ్చునని. ఆయనపై వచ్చిన ఆరోపణల ప్రభావం శాసనసభపై పడకుండా రాజీనామా చేయవలసిన నైతిక బాధ్యత ముఖ్యమంత్రికి వున్నదని శ్రీ పి. వి. కె. రావు అన్నారు.

బడ్జెట్‌పై నేడు మూడవ రోజు చర్చను శ్రీ పి.వి.కె. రావు ప్రారంభిస్తూ, ఆయన నిష్కళంకత రుజువుకాదే ఒక్కరోజు కూడా సభాధ్యక్షునిగా కొనసాగడానికి వీలులేదని వాక్కి చెప్పారు.

శ్రీ పి. వి. కె. రావు తన ప్రసంగంలో చాలాభాగం కాంగ్రెస్ పరిపాలనపై దుయ్యబట్టారు.

గత ముప్పై సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలన వల్లనే ప్రజలు ఇన్ని అగచాట్లకు గురిఅయ్యారని, ఇప్పుడు ప్రజలు బాగా మెలకువగా వున్నారని, రాష్ట్రంలో జనతాపక్షం కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాటు చేయడంతల్ల అని శ్రీ రావు అన్నారు.

ఇటీవలి పార్లమెంట్ ఎన్నికలలో దేశం మొత్తంమీద మూడవ పరిపాలన విధానం రావాలని ప్రజలు తీర్పు ఇచ్చారని ఆయన అన్నారు. దేశంలో సమైక్యతా ఉద్యమం రావాలని, తద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు ఉద్దేశపడుతున్నారని శ్రీ రావు పేర్కొన్నారు.

నిరుద్యోగ భృతిని వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

తర్వాత శ్రీ పీటర్‌పాల్ పాల్గొంటూ, గ్రామాలలో పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రోత్సహించాలని, హరిజన, గిరిజనులు, చేతివృత్తులు చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

ప్రతి హరిజన, గిరిజనవాడలలో కనీసం ఏకోపాధ్యాయ పాఠశాల నెలకొల్పాలని ఆయన సూచించారు.

ఎయిడెడ్ కళాశాలల అధ్యాపకేతరసిబ్బందిసమ్మె

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 22— విజయవాడలోని మూడు అనుబంధ కళాశాలలు, లయోలా కాలేజి, మేరీస్టెల్లా కాలేజి, కె. బి. ఎన్. కాలేజిలకు చెందిన అధ్యాపకేతర సిబ్బంది నేటి నుంచి నిరవధికంగా సమ్మె ప్రారంభించారు. తమ కోర్కెల సాధన కోసం ఇక్కడి సబ్ కలెక్టరు కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షలను కూడా వారు ప్రారంభించారు.

ప్రభుత్వోద్యోగులకు ఇచ్చిన విధంగా 1975 ఎప్రిల్ ఒకటవ తేదీ నుంచి డి. ఎ. కలిపిన వేతనాలు చెల్లించాలని, ఇంటి అద్దె అలవెన్సు, పెన్షన్ వర్తింపజేయాలని వీరు కోరుతున్నారు. సమ్మె వల్ల కాలేజిలో పనికి ఆటంకం కలిగినట్టు సిబ్బంది సంఘం ఒక ప్రకటనలో తెలిపింది.

అధ్యాపకేతర సిబ్బంది సమ్మెను సమర్థిస్తూ అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘం కార్యదర్శి శ్రీ యార్లగడ్డి రాజగోపాలరావు ఒక ప్రకటన చేశారు.

రాజమండ్రి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జూన్ 22— రాజమండ్రి పట్టణంలో తొమ్మిది ఎయిడెడ్ వెకేషనల్ పాఠశాలలకు చెందిన 60 మంది ఉపాధ్యాయేతర సిబ్బంది నిన్న వారి కోర్కెల సాధనకు సమ్మె చేశారు.

నర్సాపురం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నర్సాపురం, జూన్ 22— స్థానిక శ్రీ ఎర్రమిల్లి నారాయణమూర్తి కళాశాల, హైలర్ హైస్కూలు, మిషన్ స్కూలు అధ్యాపకేతర సిబ్బంది వారి కోర్కెల సాధనకు నేటి నుంచి సమ్మె ప్రారంభించారు.

అధ్యాపకేతర సిబ్బంది ఒక ఊరేగింపును నిర్వహించి వారి కోర్కెల పత్రాన్ని సబ్-కలెక్టర్ శ్రీ రమాకాంతరెడ్డికి అందజేశారు.

హైలర్ హైస్కూలువద్ద ఒక షెడ్డును నిర్మించి అక్కడ అధ్యాపకేతర సిబ్బంది రిలే నిరాహార దీక్షలను నేటి నుంచి కొనసాగిస్తున్నారు.

అమలాపురం

అమలాపురం, జూన్ 22— స్థానిక ఎస్. కె. బి. ఆర్. కళాశాలకు చెందిన అధ్యాపకేతర సిబ్బంది వారి కోర్కెల సాధనకు నేటి నుంచి సమ్మె ప్రారంభించారు.

తూర్పు గోదావరి జిల్లా ఉపాధ్యాయుల గిల్డ్ అధ్యక్షులు శ్రీ ఎం. రామచరణసంహా మూర్తి ఒక ప్రకటనచేస్తూ ప్రభుత్వం వెంటనే అధ్యాపకేతర సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే తమ గిల్డ్ కూడా ఆందోళన ప్రారంభించగలదని అన్నారు.

ఒంగోలు

ఒంగోలు చీరాల పట్టణాలకు చెందిన అధ్యాపకేతర సిబ్బంది వారి కోర్కెల సాధనకు నేటి నుంచి రిలే నిరాహారదీక్షలను ప్రారంభించారు.

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

కర్ణాటక వ్యవహారం

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో మంత్రి వర్గాలు సమష్టి బాధ్యతతో పనిచేస్తాయి. మంత్రివర్గాలు సమష్టిబాధ్యతతో పనిచేయాలంటే వాటి సభ్యుల మధ్య సమైక్య భావం, సంప్రీతిభావం వుండాలి.

కర్ణాటక మంత్రివర్గంలో కొంతకాలంగా ఈ విధమైన సమైక్య భావం, సంప్రీతిభావం లోపించాయి. అంతర్గత విభేదాలతో ఆ మంత్రి వర్గం రెండు వర్గాలుగా చీలిపోయింది. ఒకటి ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ వర్గం, రెండవది ఆయనపై ధ్వజమెత్తిన మంత్రుల వర్గం.

ఈ రెండువర్గాలకు బొత్తిగా పడడం లేదు. ఒకరి నొకరు విమర్శించుకుంటూ తరచుగా రచ్చకెక్కుతున్నారు. ఈ స్థితిలో మంత్రివర్గపు సమష్టి బాధ్యతా ప్రసక్తికి అవకాశం ఎక్కడ?

ఇది కాంగ్రెసు పార్టీకి, దాని మంత్రి వర్గానికి మాత్రమే సంబంధించిన వ్యవహారం కాజాలదు. రాష్ట్ర పరిపాలనా సౌష్ఠవానికి, సామర్థ్యానికి, ప్రజలపట్ల ఒక ప్రభుత్వం నెరపేర్చవలసిన కనీసపు విధులకు సంబంధించిన ముఖ్య సమస్య. ఒకే పార్టీకి చెందిన మంత్రివర్గంలో సభ్యులు తమలో తాము కీచులాడుకొంటూ బహిరంగ విమర్శలు చేయడం చూస్తున్న తర్వాత, ఆ మంత్రివర్గంపై, దాని సామర్థ్యంపై ప్రజలలో ఏమి నమ్మకం మిగులుతుంది? ఏమి గౌరవం కలుగుతుంది?

కాంగ్రెసు మంత్రివర్గాలకు ఇది కొత్త కాదు. మొదటి నుంచి ఈ విధమైన అంతర్గత విభేదాలు, ముఠా తగవులాటలు పరిపాటే. ఒకరు ముఖ్యమంత్రి కావడంతడవు, అతడిని దించివేయడానికి పార్టీలో కుట్రలు, కుహకాలు. స్వాతంత్ర్య సిద్ధి తర్వాత తొలి రోజులలో ఏమో గాని, ఆ తర్వాత తమ పదవీ కాలాలను పూర్తి చేసిన ముఖ్యమంత్రులు తక్కువ.

ఒక సంస్థగా, ఒక పార్టీగా కాంగ్రెసు పట్ల ప్రజల గౌరవాభిమానాలు క్షీణించి పోవడానికి, దాని పట్ల, దాని నాయకుల పట్ల చులకన భావం ఏర్పడడానికి ఇట్టి అంతర్గత విభేదాలే కారణం. ఇటీవలి ఎన్నికలలో కాంగ్రెసు ఉత్తర రాష్ట్రాలలో పూర్తిగా దెబ్బతినిపోయింది. నామమాత్రావశిష్టమైపోయింది. దక్షిణాన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో మాత్రం అది ప్రజాదరాన్ని కోల్పోలేదని కడచిన లోక్‌సభ ఎన్నికలలో వెల్లడైంది. అయితే, ఈ మర్యాదను కూడా అది ఎక్కువ కాలం నిలుపుకోలేక పోవచ్చునని ఇటీవలి కర్ణాటక వ్యవహారాలు సూచిస్తున్నాయి.

ముఖ్యమంత్రి శ్రీ అర్స్‌కు, వివాదానికి అవినాభావ సంబంధం వున్నట్టు తోస్తుంది. ఎప్పుడూ ఏదో ఒక వివాదం లేకుండా ఆయన వుండడం లేదు. ఇటీవల ఆయన తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణకు ఒక కమిషన్‌ను తానే నియమించారు. ఇది వివాదగ్రస్తమైంది. ఇందులో ఆయనను సమర్థించడానికి నిరాకరించిన ఎనిమిది మంది మంత్రులు రాజీనామాకు సిద్ధపడి కాంగ్రెసు అధిష్ఠానవర్గం అనుమతిని కోరారు. అధిష్ఠాన వర్గం అనుమతిని నిరాకరించగా, ఆ సమస్య కొంత సద్దుమణిగింది. ఇప్పుడు శ్రీ అర్స్ కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం మారాలని తానొక బహిరంగ ప్రకటన చేయడంతో మరొకసారి మరొక వివాదాన్ని రేకెత్తించారు. ఈ ప్రకటనను ఆయన మంత్రివర్గంలోని ప్రత్యర్థులు వ్యతిరేకిస్తూ, ఆయనపై క్రమశిక్షణ చర్యను గైకొనాలని అధిష్ఠాన వర్గానికి సూచిస్తున్నారు.

దేశ వ్యాప్తంగా కాంగ్రెసు ప్రతిష్ఠ ఇప్పుడు పాతాళాన్ని అంటుతున్నది. ఈ స్థితిలో దాన్ని మరింతగా అప్రతిష్ఠపాలజేసే విధంగా, పున్న గోడును కూడా చెడగొట్టుకునే విధంగా కర్ణాటకలో ముఠా తగవులు బయట్లేరడం జుగుప్స కలిగిస్తున్నది. ఇటీవలి చరిత్రనుంచి కాంగ్రెసువాదులు ఏమీ నేర్చుకొనలేదనడానికి ఇదొక ఉదాహరణ. ఈ తగవులాటల ప్రభావం రాష్ట్ర పరిపాలనపై కూడా వుండకుండా పోదు. నిజానికి ఈ అంతఃకలహాలతో అర్స్ మంత్రివర్గం కొనసాగే హక్కును కోల్పోతున్నది.

తిరుపతిలో భారీ జౌళిమిల్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22— తిరుపతిలో 20 కోట్ల రూపాయలతో నూలు వస్త్రాలు మిల్లును జాతీయ వస్త్రాల కార్పొరేషన్ ప్రారంభించనున్నదని, వివరాలు త్వరలో పూర్తి అయిన తర్వాత తెలుస్తాయని శ్రీ కేశవులు నేడు శాసనసభలో శ్రీ శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబుగా వెల్లడించారు.

వెనుకబడిన తరగతుల కమిషన్ చేసిన 48 సిఫార్సులలో 28 సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. వెనుకబడిన వారుగా 92 తరగతులను కమిషన్ పేర్కొన్నది. శ్రీ విశ్వంభరరావు వెంకటరత్నం అడిగిన ప్రశ్నకు సమాధానంగా వెనుకబడిన తరగతుల మంత్రి ఈ విషయం చెప్పారు.

వెనుకబడిన తనానికి సమాజంలో పేదరికం, వృత్తి, హిందువులలో కులం, విద్యారంగంలో వెనుకబడినతనాన్ని ప్రమాణంగా స్వీకరిస్తున్నారు.

కారు, లారీ ఢీకొని నలుగురి మృతి

మద్రాసు నగర శివార్లలో

మద్రాసు, జూన్ 22— మద్రాసు నగర శివార్లలో మొన్న సాయంత్రం కారు, లారీ ఢీకొనడంతో కారులో ప్రయాణం చేస్తున్నవారిలో నలుగురు చనిపోయారు. మరి ముగ్గురు గాయపడ్డారు.

చనిపోయినవారిలో ఇక్కడి రాయపేట ప్రభుత్వ ఆస్పత్రిలో హౌస్‌సర్జన్‌గా చేస్తున్న వ్యక్తి కూడా వున్నారు.

మీనంబాకం విమానాశ్రయంలో తమ మిత్రులకి వీడ్కోలు చెప్పిన తరువాత వారు కారులో నగరానికి తిరిగివస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

ఆ లారీ మద్రాసు నుంచి మదురై వెడుతున్నది. లారీ డ్రయివరును అరెస్టు చేశారు.

ఉత్తర అమెరికా తెలుగు మహాసభ వేడుకలు

మా తెలుగు తల్లికి మల్లెపూల దండ... అని కీర్తిశేషులు శ్రీ శంకరంబాడి సుందరాచారుగారు తెలుగు మాధుర్యాన్ని తన కలం ద్వారా చిలికించి చేశారు. ప్రపంచం నాలుగు చెరగులా వున్న తెలుగులు సగర్వంగా గొంతెత్తి పాడుకొనే మధుర గీతం ఇది.

న్యూయార్క్ నగరంలో 850 మంది తెలుగువిద్యార్థులు ఒక మహాసభ జరుపుకొని ఈ పాట పాడుకొన్నారు. ప్రాచీనమైన తెలుగువారి సంస్కృతిని తాము నివసించే అమెరికా దేశంలో, తమ గృహాలలో, తమ నిత్యజీవితంలో పదిలపరచుకొనడం ఎలా అన్న సమస్యను గురించి చర్చించుకొన్నారు.

అమెరికాలో, కెనడాలో నివసిస్తున్న తెలుగువారి ప్రతినిధులు ఈ రెండు రోజుల సదస్సులో పాల్గొన్నారు. పుట్టింది ఒక దేశంలో—మెట్టుతున్నది మరొక దేశంలో. ఈ రెండు దేశాల భిన్న సంస్కృతులను, జీవిత విధానాలను సమన్వయపరచుకొని "తృప్తిగా జీవించడం" ఎలా అనేది ఈ సదస్సు ప్రధాన ఇతి వృత్తం.

క్వీన్స్ అనే న్యూయార్క్ పాఠశాలలో మే 28, 29 తేదీలలో ఈ సదస్సు జరిగింది. తెలుగు ప్రతినిధులు భార్య, బిడ్డలతో ఈ మహాసభకు హాజరైనారు. అడవారు రంగు రంగుల చీరలతో రాగా, మగవారు పాశ్చాత్య దుస్తులతోనే హాజరైనారు. తెలుగు సినిమాలు చూశారు. తెలుగు నాటకాలు చూశారు. తెలుగు సంస్కృతికి సంబంధించిన ప్రదర్శనలు జరిగాయి. పాట కచేరీలు జరిగాయి.

మూడు రాష్ట్రాల (న్యూయార్క్, న్యూజెర్సీ, కనెక్టికట్) తెలుగు సాహిత్య, సాంస్కృతిక సంఘం అధ్యక్షులు డాక్టర్ గుత్తికొండ రవీంద్రనాథ్, ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు. పశ్చిమ పెన్సిల్వేనియా మొదలు ఉత్తరాన కెనడా వరకు గల వివిధ ప్రాంతాల నుంచి తెలుగు ప్రతినిధులు వచ్చి ఈ సదస్సులో పాల్గొన్నారు. అమెరికాలో ఇంకా అనేక తెలుగు సంఘాలున్నాయి. ఈ సంఘాలన్నిటి నుంచి డాక్టర్ రవీంద్రనాథ్‌కి పూర్తి సహకారం లభించింది. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ సాంస్కృతిక సంస్థల నుంచి తోడ్పాటు లభించింది.

మహాసభ సందర్భంలో భరత నాట్య ప్రదర్శనమిస్తున్న మాదల ఆశ

"ఇంటా-బయటా నివసిస్తున్న కొద్దీ తెలుగువాడు తన తీయని తెలుగు భావాలని గొప్ప సాంస్కృతిక విలువలను పదిలపరచుకో గలగడానికి కారణం తాను ఎక్కడవున్నా తన తెలుగుతనాన్ని మరచిపోకుండా తెలుగు సాంస్కృతికోత్సవాలు, తెలుగు విందులు జరుపుకొనడం, సాహిత్య సదస్సులు నిర్వహించుకొనడం, నాట్య, సంగీత కచేరీలు జరుపుకొనడం, తెలుగు కళల, చేతివనుల ప్రదర్శనలు ఏర్పాటు చేసుకొనడం' అని చెప్పారు డాక్టర్ రవీంద్రనాథ్.

ఈ తొలి అమెరికన్ తెలుగు మహాసభ కోసం ప్రఖ్యాత తెలుగు చిత్ర లేఖకుడు డాక్టర్ ఎస్. వి. రామారావు ఒక పెద్ద చిత్రపటం తయారు చేశారు. ఈయన జన్మస్థలం గుడివాడ. ప్రస్తుతం కెంటకీలోని వెస్ట్రన్ స్టేట్ యూనివర్సిటీలో ప్రొఫెసరుగా వున్నారు. ఇటీవలనే ఈయన తొలి అంతర్జాతీయ చిత్రపటం కార్యక్రమంకోసం 40 భారతీయ చిత్ర లేఖనాలను సేకరించారు.

ఈ సదస్సులో రకరకాల అంశాలు చర్చకు వచ్చాయి. ఉదాహరణకు స్వేచ్ఛాయుత అమెరికన్ వాతావరణంలో తమ బిడ్డలలో క్రమశిక్షణను ఎలా పెంపొందింపజేయాలి. మంచి అమెరికన్ స్నేహితులతో కలిసి తిరగడానికి తగినంత స్వేచ్ఛ ఇస్తూ, ఈ కొత్త సంస్కృతిలోని మంచిని గ్రహించి, అమలుచేసేట్టు తోడ్పడడం ఎలా అనే అంశంపట్ల తెలుగు గృహిణులు ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు.

ఈ సదస్సులో ఒక భారతీయ విద్యావేత్త భారత-అమెరికన్ విద్యా విధానాల మధ్యగల వ్యత్యాసాలను వివరిస్తూ, చిన్న తరగతులలో అనుసరించే క్రమశిక్షణా పద్ధతులు కొన్ని ఇటుండాలని కొంతమంది కలిగిస్తున్నప్పుడున్న అభిప్రాయం వున్నదని చెప్పారు. పిల్లలను గట్టి కట్టుబాట్లతో పెంచాలన్న అభిప్రాయంగల ఇటుండాలని ఇవి, "ఐదే సంతుకు-పిల్లల మధ్యగల తనువు కొన్ని ఇబ్బందులకు కారణమైనా, ఇందువల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు వున్నా"యని, ఈ విద్యావేత్త అంటారు.

ఇక యువతుల సమస్యనేమి. 17 సంవత్సరాల కుర్రవాడు తన బందుమిత్రులను విడనాడి పూర్తిగా భిన్నమైన సమాజంలో కలిసిపోవడమనేది కష్టంగానే వుంటుంది. ఇతరులతో మాట్లాడడం, మసలడం, పాంస్కృతిక విధానాలు వంటి అనేక సమస్యలున్నాయి. "అమెరికన్ సమాజం అంటే-అది మాకులిన్నమైనది. మేము మా వారసత్వాన్ని విలబెట్టుకొంటూనే మా అమెరికన్ మిత్రులతో కలిసి వుండగలగాలి" అంటారాయన. "ఈ సమాజంలో మనవంతు పాత్రని గుర్తుగుతున్నాము. అత్యున్నత జీవన ప్రమాణంలో పెరిగిన వారు, తమ రెండు సంస్కృతుల మధ్యగల వ్యత్యాసాన్ని గ్రహించగలిగినవారు. ఇక్కడ తమ బాధ్యతలేమిటో గుర్తెరిగినవారు" అన్నారా విద్యావేత్త.

ఒక భారతీయ డాక్టరు ఒక తరహా సమస్యను ప్రతిపాదించారు. అందులో అమెరికాలో వచ్చిపోయే ఇతర విదేశీ డాక్టర్లలో పోల్చిచూచినట్టయితే, ఇండియా నుంచి, ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ నుంచి వచ్చిన డాక్టర్లు తక్కువనడి పనిచేసేవారని, దీక్షతో, నిజాయితీతో తమ ధర్మాన్ని నిర్వర్తించేవారని వారు రుజువుచేసుకొంటున్నారు. సాధారణ ఆంధ్ర డాక్టరు ప్రైవేటు ప్రాక్టీసు చేస్తున్నా, అమెరికాలోని పేరు పొందిన కళాశాలలో బోధిస్తున్నా తన పద్యుక్తధర్మాన్ని ఉన్నత స్థాయిలో నిర్వహిస్తున్నాడు" అని పేర్కొన్నారు. ఈ మాటలతో ఈ సదస్సుకు హాజరైన డాక్టర్లు అందరు ఏకీభవించారు.

పేమూరి ఎస్. కృష్ణ ఈ సదస్సులో కళల ప్రదర్శనను ఏర్పాటుచేశారు. "మా తండ్రికు, ముఖ్యంగా మా పిల్లలకు, ఇంతమంది తెలుగువారి మధ్య కలిసి తిరిగే అవకాశం లభించింది ఇప్పుడే. మా ఆస్థిత్వంతో సంబంధాలు విలువుకొనడం ఎంతైనా అవసరం. మా సమస్యలను తెలుసుకొనడానికి, చర్చించుకొనడానికి ఈ సాంస్కృతిక సదస్సు గొప్ప అవకాశం కలిగించింది. అమెరికాలోను కెనడాలోను జీవిస్తున్న తెలుగువారిని ఒక్కచోటికి చేర్చి, తమ సమస్యలను పరస్పరం చర్చించుకొనే అవకాశం కల్పించింది ఈ సమావేశం" అని చెప్పారు డాక్టర్ రావు.

ప్రస్తుతం ఉత్తర అమెరికాలో నాలుగు వేల వరకు తెలుగు కుటుంబాలు నివసిస్తున్నాయని డాక్టర్ గుత్తికొండ రవీంద్రనాథ్ చెప్పారు. అయితే, వీరందరు తాము మొదట భారతీయులమని, తరువాతనే తెలుగువారమని చెప్పుకుంటారు. ఈ మహాసభలో తెలుగువారి చారిత్రక, వర్తమాన విశేషాలను గురించి చెప్పుకొన్నారు.

1975 లో తొలి ప్రపంచ తెలుగు మహాసభ హైదరాబాద్‌లో జరిగింది. ద్వితీయ ప్రపంచ తెలుగు మహాసభ 1978 ఏప్రిల్ 6-18 తేదీలలో కౌలాలంపూర్ (మలేసియా)లో జరుగుతుంది. ఈ రెండవ మహాసభలో దక్షిణ, ఆగ్నేయాసియాలలో నివసించే తెలుగువారి సమస్యలను ముఖ్యంగా చర్చించడం జరుగుతుంది.

అమెరికాలో తెలుగువారికి అనేకపోట్ల సంఘాలున్నాయి. డాక్టర్ రవీంద్రనాథ్ నాయకత్వాన గల సంఘం కాన్, మిషిగాన్, డెలవేర్, పెన్సిల్వేనియా, వాషింగ్టన్ నగరాలలో కూడా ఇలాంటి సంఘాలున్నాయి.

అమెరికాలోని తెలుగువారి ఈ కార్యకలాపాలతోపాటు, న్యూయార్క్‌లోను, బిట్స్‌బర్గ్‌లోను ఆంధ్రులు ఆలయాలు కట్టిస్తున్నారు. ఈ ఆలయాల నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ శాఖవారు ధనసహాయంతోపాటు, శిల్పులను, ఆగమ శిల్పులను, బేలదార్లను పంపుతున్నది. ఇంకా ఈ ఆలయాలకు విగ్రహాలను కూడా పంపుతున్నది.

ఈ మహాసభను ఏర్పాటుచేయడంలో డాక్టరు రవీంద్రనాథ్‌తో శ్రీ త్రివిక్రమ్ తిరుమలరావు సహకరించారు. ఈయన ఎడిసన్ (న్యూజెర్సీ)లో మెటలర్జిస్టుగా పని చేస్తున్నారు. ఈ మహాసభ పాదించిన ఒక లక్ష్యం: ఒకరికొకరు పరిచయంలేని తెలుగువారెందరో తొలిసారిగా కలుసుకొని స్నేహితులైనారు. అమెరికాలో మన సమస్యలను గురించి, వివిధ ప్రాంతాలలో జీవిత విధానాలను గురించి మాట్లాడుకొన్నారు. అమెరికన్ సంస్కృతిలో ఎలా పర్దుకుపోవాలో పరస్పరం చెప్పుకొన్నారు.

ఉత్తర అమెరికా తెలుగు మహాసభలో పాల్గొన్న మహిళలు కొందరు పాటకచేరీ చేస్తున్న దృశ్యం

బడ్జెట్ తయారీలో చిక్కులు: ఆర్థికమంత్రి శ్రీ పటేల్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 22— బడ్జెట్టు తయారు చేయడంలో తాను ఎదుర్కొన్న అడ్డంకులను గురించి వివరించి, ఏ విధంగానూ, బడ్జెట్ జనతాపార్టీ అభిప్రాయాన్ని ప్రతిబింబించడంలేదని ఆర్థికమంత్రి శ్రీహెచ్. ఎం. పటేల్ విన్న చెప్పారు.

జనతా పార్టీ పార్లమెంటరీ విభాగం పర్యవసాన సమావేశంలో బడ్జెట్‌పై జరిగిన తర్చకు సమాధానం చెబుతూ శ్రీ పటేల్ ఆ విషయం చెప్పారు. ఆ విధమైన అడ్డంకులు లేకుండా ప్రభుత్వం పనిచేయక పోయినట్లయితే, బడ్జెట్ ప్రతిపాదనలు ఇప్పుడున్న మాదిరిగా వుండేవి కావని ఆయన వివరించారు.

వ్యవధి తక్కువగా వుండడం, కొన్ని పథకాలకు ముందుగానే నిధులు కేటాయించడం, గ్రామీణాభివృద్ధి పథకాల గురించి రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతించలేక పోవడం ఆ అడ్డంకులని మంత్రి చెప్పారు.

పార్లమెంటుకు చివరకు సమర్పించడానికి ఆరునుంచిఎనిమిది నెలల ముందుగా బడ్జెట్ ప్రతిపాదనలు రూపొందించడం ప్రారంభ మౌతుందని, అందుకు తగిన వ్యవధి తనకులేదని శ్రీ పటేల్ తెలియజేశారు.

అంశేకాకుండా, కొన్ని పథకాలకు నిధులను ఇంతకుముందే కేటాయించడం జరిగింది. ప్రయివేట్, ప్రభుత్వ రంగాల రెండింటిలను సగంపూర్తి అయిన ప్రాజెక్టులకు నిధులు నిలుపుదల చేయడం తెలివిగలవిగా వుండదని అన్నారు.

గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టుల అమలుకు ఎక్కువ బాధ్యత వహించే రాష్ట్ర ప్రభుత్వాలతో తాను సంప్రదించ కుండా తీసుకోవడం జరిగింది. ఇప్పుడు ఆ లోటు పూడ్చడానికి ప్రయత్నిస్తున్నారు.

అంతకు ముందు తర్చ సందర్భంలో పటాపురు పన్నులు ఇరిగేషన్, రోడ్ల నిర్మాణం, సుంచినీటి సప్లయి సౌకర్యాలకు ఎక్కువ నిధులు కేటాయించాలని కోరారు.

సమావేశానికి ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ అధ్యక్షత వహించారు.

బీహార్‌కు చెందిన శ్రీ బీరేంద్ర ప్రసాద్ సింగ్ చేసిన కార్మికుల దుర్భర పరిస్థితి వివరించారు.

గ్రామీణ పరిశ్రమలకు పూర్తి ప్రోత్సాహం ఇవ్వాలని డాక్టర్ రంజిత్ సింగ్ (బీహార్) కోరారు. ఇందుకోసం కేంద్రంలో ప్రత్యేక శాఖను ఏర్పాటుచేయాలన్నారు.

ఇజ్రాయెల్ నూతన ప్రధాని ప్రమాణ స్వీకారం

యెరూషలేమ్, జూన్ 22— మితవాద లికుడ్ పార్టీ నాయకుడైన మెనాహెమ్ బెగిన్ ఇజ్రాయెల్ ప్రధానిగా నిన్న ఇక్కడి పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంటులో ఈ నూతన మిశ్రమ మంత్రివర్గానికి 68 మంది సభ్యుల మద్దతు వున్నది. ప్రతిపక్ష సభ్యులు 59 మంది వున్నారు.

1967 నాటి పరిణామాలు పునరుద్ధరణ ప్రసక్తి లేదనే విషయంలో వాదోపవాదాలకు స్వస్తి చెప్పి జాతి ఐక్యతాభావానికై నూతన ప్రధాని విజ్ఞప్తి చేశారు.

యుద్ధాన్ని నివారించడమే తన ప్రభుత్వ ధ్యేయమని, శాంతికై తనతో వ్యక్తిగతంగా తర్చలు జరపవలసిందని అరబ్ దేశాల నాయకులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

జన వాక్యం

బడ్జెట్‌పై శ్రీ చవాన్ వ్యాఖ్య

కేంద్రప్రభుత్వబడ్జెట్‌పై శ్రీ చవాన్ విమర్శన పరిశీలిస్తే, ప్రతిపక్షం ఏదో సాకుతో ప్రభుత్వాన్ని విమర్శించడానికే ఉద్దేశిస్తుంది, ఇది శోచనీయం. జనతాప్రభుత్వ బడ్జెట్ ప్రజాహితకరం. ఆర్థిక వ్యవస్థను పీడిస్తున్న సమస్యల పరిష్కారానికి అనుగుణంగా ఉంది.

జౌళి పరిశ్రమలకు రాయితీల నిచ్చినందుకు, సంపన్నవర్గాలకే రాయితీలు సృష్టించారని విరిశన్నారు. ఈ నాడు దేశంలో కొన్ని వందల జౌళి మిల్లులు సంక్షోభంలో చిక్కుకున్నవి. ఇవి మూతపడితే నిరుద్యోగం ఇంకా పెరుగుతుంది కదా! అయినా, ఆర్థిక వ్యవస్థలో జౌళి పరిశ్రమ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకొన్నది. వీటికి రాయితీలు కల్పించడము హర్షణీయం.

పాంపిక, ఆర్థిక అసమానతలను పెంచేదిగా బడ్జెట్ వుందన్నారు. ఇది అర్థరహితము. అసమానతలు రూపు మాపుటకు "గాంధీగారి ఆర్థిక విధానం పరిష్కారమైనది". దానినే జనతా బడ్జెట్ ప్రతిబింబిస్తుంది.

కాన మేధావులైన చవాన్ వంటివారు ఇలాంటి విమర్శలు చేయడం విచారకరం.

పి. కృష్ణమూర్తిరాజు.

సామర్లకోట. (తూర్పు గోదావరిజిల్లా)

నిరాశ కలిగించిన జనతా బడ్జెట్

ఎంతో ఆశతో ఎదురుచూచిన జనతా బడ్జెట్ బాలా విరాళ. నిస్పృహ కల్గించింది. ప్రజలు ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ దాడికి గురైనారు.

పదివేల రూపాయల ఆదాయం మించిన వారిపై ఆదాయపు పన్ను విధించినందున ఉద్యోగులలో కొందరికి మేలుకలిగి ఉండవచ్చు. కానీ పదివేల రూపాయల ఆదాయం మించిన అనేకమంది ఉద్యోగులు ఈ బడ్జెట్టు మూలకంగా కొన్ని క్రొత్త బాధలకు గురైనారు.

పదివేల ఆదాయం దాటిన వారిపై వర్ధమాన పెంచడం. పి. డి. ఎస్. ను తిరిగి విధించడం, సిగరెట్లపై, స్కూటర్లపై పన్ను పెంచడం అక్రమం!

ఇక మధ్యతరగతి ప్రజలకు స్కూటర్లు గగనం మీది చందమామలా తయారైయున్నవి.

ఇంతవరకు ఈ దేశాన్ని పాలించిన కాంగ్రెసు పార్టీ దేశ సౌభ్యాన్ సౌదాకికి పునాదులైన మధ్య తరగతి ప్రజలను పూర్తిగా విస్మరించినది.

దేశంలో ఉన్నవి రెండు వర్గాలు కాదు, మూడు వర్గాలు అన్న సత్యాన్ని జనతా పార్టీ నాయకులు ఇకనైనా గుర్తించి, ఇంతకాలం నిర్లక్ష్యం చేయబడిన ఈ మధ్య తరగతి ప్రజల జీవనోన్నతికి సహకరించవలసినదిగా జనతా ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

హెచ్. ఎస్. మోహన్‌రావు.

యర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా

వినోద వస్తువుల ఉత్పత్తి కేంద్రం

గ్రామ ప్రాంతాలకు పనికివచ్చే నువ్వులు, నలభై రూపాయల కిమ్మతుగల ట్రాన్సిస్టర్ రేడియోలతో కూడిన వినోద వస్తువులను తయారు చేయడానికి సంకల్పించినట్టు మద్రాసు వార్త.

1977 జూన్ 23 గురువారం	1977 జూన్ 24 శుక్రవారం
శ్రీ సింగభూపాల సంవత్సర అధిక ఆషాఢ శుక్ల పంచమి: రా॥ 2.14 పూర్వాపరాహ్ణం: మ॥ 8.48 వర్జ్యం: రా॥ 10.54 నుంచి 12.29 వరకు	శ్రీ సింగభూపాల సంవత్సర అధిక ఆషాఢ శుక్ల అష్టమి: రా॥ 12.56 ఉత్తరపాహ్ణం: మ॥ 3.26 వర్జ్యం: రా॥ 11.34 నుంచి 1.07 వరకు

చిత్రసీమ

తెలుగు తెరకు మరొక యువ దర్శకుడు

జూలైలో విడుదల కాబోతున్న మాదుతీ కంబైన్స్ వారి 'జీవన తీరాలు' కర్షదిత్రం ద్వారా మరో యువ దర్శకుడు తెలుగు తెరకు పరిచయమవుతున్నాడు. ఆయన పేరు జి. సి. శేఖర్. దర్శకుడుగా శేఖర్‌కు ఇదే మొదటి అనుభవమైనా— దర్శకత్వపుశాఖమాత్రం కొత్త కాదు. ప్రముఖ నిర్మాత, సంగీత దర్శకుడు ఆదిభట్లనారాయణరావుగారి ప్రోత్సాహంతో అంజలీ పిక్చర్స్‌వంటి ఉత్తమ సంస్థలో సహాయ దర్శకుడుగా చిత్రసీమలో ప్రవేశించిన శేఖర్ వేదాంతం రాఘవయ్య, అద్దుర్తి సుబ్బారావు, కె. ఎస్. ప్రకాశరావు, వి. మధుసూదనరావు వంటి 'స్టాల్‌వర్ట్స్' దగ్గర దర్శకత్వపు శాఖను క్షుణ్ణంగా అధ్యయనం చేసుకున్నారు.

ఈ నాటి యువదర్శకుడు కె. రాఘవేంద్రరావు, శేఖర్—ఇద్దరు కలసి అనేక చిత్రాలకు దర్శకత్వశాఖలో సహదర్శకులుగా పనిచేశారు. ఆ సరిపయంతోనే రాఘవేంద్రరావు మాదుతీ ప్రొడక్షన్స్ 'రాజా' చిత్రానికి దర్శకత్వం వహిస్తూ—తనకు 'అసోసియేట్' గా శేఖర్‌ను ఆ చిత్రానికి నియమించారు. ఆ విధంగా శేఖర్ మాదుతీసంస్థలో ప్రవేశించారు. శేఖర్‌లోని ఏకాగ్రతను,

"జీవనతీరాలు" షూటింగ్‌లో కెమెరామన్ కె. ఎస్. ప్రకాష్, దర్శకుడు జి. సి. శేఖర్

కార్యదీక్షను గమనించిన మాదుతీ అధినేతలు తమ "జీవన తీరాలు" చిత్రానికి దర్శకత్వపు బాధ్యతను శేఖర్‌కు అప్పగించారు. ఈ ఏటి మేటిచిత్రాలలో ఒకటిగా రూపొందిన "జీవన తీరాలు" చిత్రం శేఖర్ భవిష్యత్తుకు తక్కువ పునాది కాగలదని భావించవచ్చు!

"వాలుగు ఘనాపాఠీలలో శివాజీగణేశన్, జాజిశ్రీ వంటి పెద్ద తారాగణంతో ఈ భారీ వర్ణచిత్రాన్ని పూర్తి చేయగలిగానంటే— మా చిత్రంలోని నటీనటులు, సాంకేతిక నిపుణులు నా కిచ్చిన సహకారమే కారణం!" అంటారు యువ దర్శకుడు శేఖర్.

—మిక్కిలినేని జగదీష్‌బాబు

కొత్తఇంగ్లీషు పుస్తకం

భారతదేశంలో పంచాయతీరాజ్య పద్ధతులు

ఇప్పుడు పంచాయతీరాజ్ దేశమంతా వుంది. కొన్ని రాష్ట్రాలలో ఇది రాజకీయాలకే పనికివస్తున్నది. కేరళలో పంచాయతీ ఎన్నికల విషయం అందరు విస్మరించారు. ఆంధ్రప్రదేశ్‌లోను వాయిదాలువేస్తూ పోతున్నారు. అయినప్పటికీ, పంచాయతీరాజ్ ప్రాధాన్యతను ప్రతివారు నొక్కి చెబుతున్నారు.

ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌లు దేశంలో పంచాయతీరాజ్‌ను 1959 లోనే నెలకొల్పాయి. మిగిలిన రాష్ట్రాలు నెమ్మదిగా అవకాశం చూసుకొని ఆరంభించాయి. ఆలస్యంగా మొదలుపెట్టిన గుజరాత్, మహారాష్ట్రలలో పంచాయతీరాజ్ అమలు జరిగిన తీరు బాగున్నదని సర్వత్రా అభిప్రాయం వున్నది. బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫారసులను తు.చ. తప్పక పాటించడమేగాక, తగిన మార్పులు వారు చేసుకొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎప్పటికప్పుడు మార్పులుచేస్తూ పోయారు. ఇంత జరిగినా ప్రజాస్వామ్యం గ్రామస్థాయిలో పేళ్ళునాటకపోవడానికి కారణాలు అన్వేషించవలసి వుంటుంది.

ప్రొఫెసర్ జి. రామిరెడ్డి సంపాదకత్వాన వెలువడిన ఈ సంకలనంలో ఎడిషేను రాష్ట్రాల పంచాయతీరాజ్‌వ్యవస్థను గురించి చర్చించారు. బహుశా ఇదే తొలి ప్రయత్నంకావచ్చు కూడా ఈ రంగంలో. అందులో విషయ సేకరణలో వీరి శ్రమ 1978 వరకే పరిమితం అయి, ఆ మేరకు శ్లాఘనీయమైన కృషే.

మూడు వందల పన్నెండు పుటల గ్రంథంలో (పాటర్సన్స్ ఆఫ్ పంచాయతీరాజ్ ఆఫ్ ఇండియా: ఎడిటర్ జి. రామిరెడ్డి 1977 రు. 20/— మాక్మిలన్ కంపెనీ హైదరాబాద్-500029) ఆర్. వి. ఆర్. చంద్రశేఖరరావు ఒరిస్సాపై ఇళ్ళల నారాయణ్, కె. పి. పాండే, మోహన్‌లాల్ శర్మ గారిలు రాజస్థాన్‌పై, కర్ణాటకను గురించి టి. ఎ. వి. శర్మ, గుజరాత్‌పై ఎస్. డి. పటేల్, మహారాష్ట్ర గురించి ఎస్. ఆర్. ఇనామ్‌దార్, ఆంధ్రప్రదేశ్ గురించి జి. రామిరెడ్డిగారాలు, రాష్ట్రాలవారీగా పంచాయతీరాజ్ సంస్థల సంఖ్యా వివరాలు అనుబంధంలో చేర్చారు.

ప్రొఫెసర్ రామిరెడ్డి సుదీర్ఘమైన పీఠికలో కొంత చరిత్రను, ఇప్పుడు సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ కోణాల నుంచి పరిశీలించారు. హిమాచల్ ప్రదేశ్, జమ్ము-కాశ్మీర్, గోవా, ఇంకా ఇతర చిన్న ప్రాంతాలలో స్వయం పరిపాలన ఎలా పున్నదో పరిశీలించవలసి వుంది. ఇంతవరకు ఈ పుస్తకంలో జరిగిన కృషిద్వారా వివిధ రాష్ట్రాల అనుభవాలు, లోపాలు పోల్చి గుణపాఠాలు నేర్చుకొనే అవకాశం కల్పించారు.

ఇన్‌స్పెక్టర్ విక్రమ్

రచన : రామ్‌వాయార్కర

రెండురకాల మంత్రివర్గాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21— మంత్రివర్గాలను రెండు రకాలుగా విభజించవచ్చని జనతాపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ కె. రంగదాసు నేటి ఉదయం రెండవ రోజు బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొంటూ అన్నారు.

మొదటిరకం మంత్రివర్గం—ప్రజలకు పనిచేసేవారిది, రెండవరకం మంత్రివర్గం—చేతకానివారిది అని ఆయన వివరించారు.

చేతకానివారంటూ మంత్రి పదవులు ఎందుకు చేపడతారో అని ఆయన ప్రశ్నిస్తూ, వారంతా నగరంలోని ఎనో కొన్ని ఉపకాలాలలో కూర్చుంటే రెండు పేద రూపాయల దాకా జీతం దొరుకుతుందని ఆయన అన్నారు.

ఒక పద్దుడు అంత జీతం ఏ దుకాణంలో ఇవ్వరనగా, శ్రీరంగదాసు, నగరంలో త్రిస్టార్, ఫైవ్‌స్టార్ హోటళ్ళు ఎన్నో వస్తున్నాయి. ఎదురు కూర్చున్నా అ మొత్తం వస్తుంది. పైగా మంత్రివర్గంలో అస్వతంత్రులుగా వుండడంకంటే అక్కడ స్వతంత్రంగా వుంటుందనికూడా ఆయన అన్నారు.

అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వాన్ని రావణ రాజ్యమనాలా, హిరణ్యాక్ష రాజ్యమనాలా, హిరణ్యకశప రాజ్యమనాలా అని ఆయన ప్రశ్నించారు.

ఒకచందర్భంలో ఆయన పోలీసు రాజ్యంగా కూడా అభివర్ణిస్తూ ముఖ్యమంత్రికి పోలీసులాగ అతి ముఖ్యమైనదని, ప్రేమాస్పదమైనదని అన్నారు.

శ్రీ ఓంకార్ (సి. పి. ఎం.) ప్రసంగిస్తూ, ఇళ్ళ స్థలాల పట్టాలిస్తే తీసుకెళ్ళుట — "పేదు పెరుకుళ్ళది, లోనం పూజారిది లాగుంది" అన్నారు.

మానవునికి కోతి గుండె

శేవటావ్, జూన్ 21— మానవునికి కోతి గుండెను అమర్చినట్టు గ్రూపెహూర్ ఆస్పత్రి అధికారులు గతరాత్రి ప్రకటించారు. ప్రొఫెసర్ క్రిస్టియన్ బర్నార్డ్ 10 గంటలపాటు శ్రమకోర్చి చేసి ఆ గుండెను అమర్చినట్టు అధికారులు ప్రకటించారు.

మానవుని శరీరంలో కోతిగుండె అమర్చటం ఇదే మొదటి సర్జరీయంగా దానిస్తున్నారు. రోగి గుండె ప్రక్కన్నే రొమ్ములో కోతిగుండెను అమర్చారు.

రేషన్ కార్డులకై అబద్ధపు నమోదు ఇచ్చిన వారిపై చర్యలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 21— విజయవాడ పట్టణంలో కొత్త రేషన్ కార్డులు అందజేయడానికి సమాచార సేకరణ సమయంలో అబద్ధపు ప్రకటనలు చేసినవారిపై క్రిమినల్ చర్యలు గైకొనమన్నట్లు దాన్యం కొనుగోలు అధికారి శ్రీ కె. రామమూర్తి వేడుక ప్రకటనలో హెచ్చరించారు.

అబద్ధపు సమాచారం ఇచ్చినట్టు, మళ్ళాంగా ఒకే కుటుంబంలోని పట్టుబట్ట పేర్లేవి ప్రకటన పత్రాలు దాఖలుచేసినట్టు అధికారుల దృష్టికి వచ్చిందని. ఇటువంటి వారిపై అప్పుడే క్రిమినల్ చర్యలు ప్రారంభమైనవని ఆయన తమ ప్రకటనలో తెలిపారు. ఒకే కుటుంబం పేర్కు కార్డులు పొందడానికి ప్రయత్నించడం తప్పనిదిద్ద మని ఆయన స్పష్టంచేశారు.

కార్డులు ఇచ్చేముందు, ఇచ్చిన తర్వాత కూడా తనిఖీ చేయడం జరుగుతుందని, అందువల్ల ఇటువంటి తనిఖీ జరగడానికిముందే అబద్ధపు ప్రకటనలను ఇచ్చినవారు దాన్యం కొనుగోలు అధికారి కార్యాలయంలో రసీదులను ఇచ్చివేసి, ఆ పత్రాలను ఉపసంహరించుకోవచ్చునని. అటువంటి వారిపై ఎట్టి చర్య తీసుకోవడం జరగదని ఆయన సూచించారు.

కాంగ్రెస్ నిఘంటువులో "లీడర్" అంటే "బాస్"

శ్రీ అయ్యపురెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21— కాంగ్రెస్‌పార్టీ నిఘంటువులో లీడర్ అంటే బాస్, జనతాపార్టీకి అంకితమైన సామాన్య కార్యకర్త పార్టీకి నాయకుడు అని జనతాపక్ష ప్రతిపక్షనాయకుడు శ్రీ ఇ. అయ్యపురెడ్డి నేడు ఒక వివరణ ఇచ్చారు.

జనతా లెజిస్లేచర్ పార్టీ సభ్యుల గౌరవార్థం మిత్రులు. అభిమానులు ఏర్పాటుచేసిన తేనీటివిందులో విన్న ప్రసంగిస్తూ, శ్రీ అయ్యపురెడ్డి ఈ వ్యాఖ్య చేశారు.

తమ పార్టీలో బానిసలు మచ్చుకు కూడా కన్పించరని అయన అన్నారు.

ప్రతిపక్ష నాయకులలో ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ న్యూఢిల్లీలో చర్చలు జరిపినప్పటి దృశ్యం

రాజీనామా చేయడానికి దారితీసిన పరిస్థితులు

—అసెంబ్లీలో శ్రీ సాగి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21— మాజీ మంత్రి శ్రీ సాగి మార్కండేయవరాయణరాజు తాను ఏ పరిస్థితులలో రాజీనామా చేసింది వివరిస్తూ, శాసనసభలో చేసిన ప్రసంగం పూర్తి పాఠం:

నాకు చిరకాలం నుంచి కాంగ్రెసు పార్టీలో వివిధ స్థాయిలలోగల సంబంధాన్ని పదులుకొని, అనివార్య కారణాలవల్ల మంత్రిమండలి నుంచి, పార్టీ నుంచి రాజీనామా చేయవలసివచ్చింది. త్యాగానికి, విస్తార్థ ప్రజాసేవకే దీర్ఘచరిత్రను సృష్టించుకున్న కాంగ్రెస్ పార్టీ ఈనాడు స్వార్థపరులకు నిలయమై, వర్గ రాజకీయాల ప్రాధాన్యతతో ప్రజాసేవను నిర్వీర్యం "దేవుడులేని గుడిగా" అయారైంది.

ఎంత న్యాయమైన విషయాన్ని నాయకత్వం దృష్టికి తెచ్చినా, అందులో కొనిత్యాన్ని ప్రక్కకు నెట్టి, దాని వెనుక ఒక రాజకీయాన్ని సృష్టించి, ఒక వర్గానికి దానితో సంబంధం కల్పించి "విభజించి పాలించడానికి" అన్నదే రాజనీతిగా పెట్టుకున్న ఈ నాయకత్వంలో ప్రజలకి మంచి కొంచెమైనా చేయగలమన్న ఆశ కనుచూపుమేరలో కనిపించలేదు.

నా సొంత నియోజకవర్గంలో ఒకడివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ సహకార సంస్థ అమ తనసొంత అస్తులుగా వినియోగించుకుని, ప్రజలను పీడించి వందలు, వేలు గుంజుతున్నాడు, సహకార సంఘాలను నిలువుదోపిడీలు చేస్తున్నట్టు నాకు అర్జీలు వచ్చాయి. దానిపై ఈ అధికారిని బదిలీచేసి, దర్యాప్తు చేయించాలని కోరుతూ మంత్రిగా నేను వ్రాశాను. దానిమీద కూడా రోజు సహకార శాఖ మంత్రి చేసిన అర్జీదు మరునాడే ముఖ్యమంత్రి చేతిలో మారిపోయింది. ఈ అధికారిచేసే అగడాలను పొమ్మనాలనో ఇదువుడు శాసనసభ్యులు పెట్టుకున్న అర్జీపై కూడా నేను వ్రాసి పంపినా, దానికి కూడా అతనా, పాలనా లేదు, ఇంత వరకు విచారణలేదు.

శాసనసభ్యుల అభ్యర్థన బుట్టదాఖలు కాగా, ఈ ప్రభుత్వపు పరిపాలన దౌర్బల్యాన్ని అదారంగా చేసుకొని, ఆ అధికారి విలయతాండవం చేస్తుంటే, ప్రజలు తెల్లబోయి చూస్తున్నారు.

నా నియోజకవర్గంలోనే నేరం చేస్తుండగా అధికారులకు పట్టుబడిన ఒక దొంగ వ్యాపారిని ప్రభుత్వం జైలులో కాకుండా వదిలిపెట్టింది. ప్రభుత్వ ఆశీర్వచన బలంతో స్వేచ్ఛగా శాసనాన్ని ఉల్లంఘించి, ప్రజల నోళ్ళు కొడుతూ పార్టీలో ఒక ముఠా నాయకత్వం వహిస్తున్నాడు, ఈ దొంగవ్యాపారి నేను నుంచి విడుపుపడడానికి క్రింది నుంచి పైదాకా చేతులు తడిచేశాడని చెప్పుకొంటున్న వార్తలు వింటుంటే ప్రభుత్వంతో సంబంధంవున్న ఎ వ్యక్తి అయినా సిగ్గుపడక తప్పదు. చిరకాలం నుంచి రాజకీయ జీవితాన్ని ప్రజాసేవతో ముడిపెట్టుకొని, ప్రజల నుంచి విశేష ఆదరణ పొందుతున్న వారు బలవంతులైతే స్వార్థ రాజకీయాలకు అడ్డు తగులుతారన్న అపోహతో లంచగొండులను, దొంగ వ్యాపారులను, అవినీతి పరులను ప్రోత్సహించి, వారితో ప్రత్యర్థి వర్గాలను సృష్టించి అధికారంలో కొనసాగుతూ వుండామని ఆశిస్తున్న పార్టీ నాయకత్వం తర్యల వల్ల పార్టీ అధోగతిపాలు కాక తప్పదు. ప్రజల విశ్వాసం చూరగొన్నవారు, వారి కెన్నిరూపాలు కాదు. వారు స్వాభిమానంతో పార్టీలో కాలక్షేపాన్ని భరించలేక పార్టీని వదులుకొక తప్పదు.

ఇవి నా నియోజకవర్గంలోని కొన్ని ఉదాహరణలు మాత్రమే. జిల్లా రాజకీయాలలోకి, రాష్ట్ర రాజకీయాలలోకి పోతే, ఈ ప్రభుత్వం చేసిన, చేస్తున్న అతక తవకలకు అంతూపంతూ లేదు.

దేవాదాయ మంత్రిత్వ శాఖలో అధికారులు హద్దుమీరిన పందర్భాలు, అన్యాయాలు, ధన దుర్వినియోగాలు చిత్రపూర్వకంగా నాయకత్వం దృష్టికి తెచ్చినా ఎమీ ఫలితం లేకపోయింది.

తదుపరిలో పుష్కరిణి వ్యవహారంపై ప్రభుత్వం జారీచేసిన అర్జీలు ఇంతవరకు అమలుకాలేదు. ఇంతకన్నా శోకపయం మరొకటి వుండదు. వుండరోదు. పుష్కరిణిని పూడ్చివేయడం తిరుమల-తిరుపతి దేవస్థానం అధికార, అనధికారులు జారీచేసిన ఘాతుక చర్య. కొత్త సంప్రదాయమైనది. చిత్ర ప్రమేయమైనది అయిన దీన్ని నారాయణ ఎరిగినంతలోగా భావించి, పూడ్చివేశాడు. ప్రభుత్వం కాస్తోకూస్తో పర్యాలు ఎత్తివేస్తుంది.

జనతా పార్టీ విధానాలపై సి. పి. ఐ. నాయకుని విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21— కేంద్రంలో జనతాపార్టీ అనుసరిస్తున్న విధానాలు దేశ సమగ్రతకు, దేశ సమైక్యతకు భంగం కలిగించేటంగా వున్నాయని కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ నేడు శాసనసభలో ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో వున్న జనతాపార్టీ మిత్రులు బాగా ఆలోచించుకొని కేంద్రానికి సలహా ఇవ్వాలని కూడా శ్రీ శ్రీకృష్ణ చెప్పారు.

బడ్జెట్ పై నేడు రెండవరోజు చర్చను శ్రీ శ్రీకృష్ణ ప్రారంభించారు.

శ్రీ శ్రీకృష్ణ 30 నిముషాల ప్రసంగంలో అధిక భాగాన్ని కేంద్ర ప్రభుత్వంలోవున్న జనతాపార్టీ విధానాలను, కేంద్ర బడ్జెట్‌ను విమర్శించడానికే వినియోగించారు. ఆయన ప్రసంగాన్ని జనతాపార్టీ సభ్యులు నలగురూ జరా దిక్షిణాది కాలూకాలే ఏ గోకూడు, రాపాడు, మాబ్బూరుపేట, వెంకటగిరి మీదుగా తీసుకుపోవాలని కోరారు.

శాసనసభ్యులను అధికారులు చిన్నచూపు చూస్తున్నారని ఆరోపిస్తూ కొన్ని ఉదాహరణలు ఇచ్చారు.

జనతా పార్టీ ఉపనాయకుడు శ్రీ కె. రంగదాసు ప్రసంగిస్తూ, విద్యావిషయకంగా మనం నానాటికి వెనుకబడిపోతున్నామని, విద్యార్థులు, ఉపాధ్యాయులు క్రమశిక్షణకు లోబడుకాక దేశానికి అప్రతిష్ఠ తెస్తున్నారని అన్నారు.

శ్రీ ఎ. అప్పుడొర (కాం) మాట్లాడుతూ, మార్కెటింగ్ కమిటీ యార్డులద్వారా కొనుగోలుకేంద్రాలు ఏర్పాటుచేసి, రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని సూచించారు.

శ్రీ ఎం. తులసీదాస్ (కాం) ప్రసంగిస్తూ, వెనుకబడిన తరగతుల పంచేమాటికి అధిక నిధులు కేటాయించాలని కోరారు.

శ్రీ నలపరెడ్డి శ్రీనివాసులురెడ్డి గ్రామీణ విద్యుదీకరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

శ్రీమతి టి. ఇ. ఎస్. అనందబాయి (జనతా) శ్రీ ఎ. భాస్కరరావు (కాం), శ్రీ ఎం. ఓంకార్ (మార్క్సిస్టు)లు కూడా ప్రసంగించారు.

శ్రీ రంగదాసు ప్రసంగం అనంతరం సభకు అధ్యక్షస్థానంలోగల శ్రీ షబ్బీర్ రహమత్ అలీ రేపు ఉదయం 8.30 గంటలకు వాయిదా వేశారు.

జనతా యువమోర్చా కరీంనగర్ జూన్ 26వ తేదీన ప్రజాస్వామ్య పరిరక్షణ దినోత్సవంగా పాటించడానికి నిశ్చయించినట్టు కొట్టిన వార్త.

శ్రీ దేవీలాల్ ముఖ్యమంత్రిగా హర్యానాలో కొత్త ప్రభుత్వం

చండీఘర్ జూన్ 21 — హర్యానా కొత్త ముఖ్యమంత్రిగా శ్రీ దేవీలాల్ నేటి సాయంత్రం ఇక్కడ ప్రమాణస్వీకారం చేశారు.

అయన చేత హర్యానా గవర్నర్ శ్రీ జైశుక్‌లాల్‌హాథీ ప్రమాణ స్వీకారం చేయించారు.

శ్రీ దేవీలాల్‌తోపాటు నేడు శ్రీ మంగల్ సెయిన్, శ్రీ ప్రతిసింగ్ రాతి కూడా నేడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

అంతకుముందు 76 మంది సభ్యులుగల హర్యానా జనతా లెజిస్లేచర్ పార్టీకి శ్రీ దేవీలాల్ నాయకుడుగా ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నాయకత్వ ఎన్నిక అనంతరం శ్రీ దేవీలాల్ రాష్ట్ర గవర్నరును కలవనున్నారు. గవర్నర్ శ్రీ హాథీ ఆయనను కొత్త మంత్రివర్గం ఏర్పాటు చేయవలసిందిగా కోరారు.

కర్నాటకలో తిరుగుబాటు మంత్రులకు త్వరలో ఉద్వాసనసంభవం

బెంగుళూరు, జూన్ 21 — కర్నాటక మంత్రివర్గంలో తిరుగుబాటు జరిపిన ఎనిమిది మంది మంత్రులు త్వరలో పదవుల నుంచి వైదొలగే సూచనలు కనిపిస్తున్నాయి

కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ నేడు విలేకరులతో ప్రకటిస్తూ ఈ విషయాన్ని సూచనగా తెలియజేశారు.

శ్రీ అర్స్ నిన్న రాష్ట్ర ఆహార మంత్రి శ్రీ కె. హెచ్. పాటిల్ చేసిన ప్రకటనను ప్రస్తావించి "శ్రీ పాటిల్, ఆయన సహచరులు తీసుకోదల్చుకున్న చర్యను త్వరలో గైకొనగలరని" ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రిపై క్రమశిక్షణ చర్యను తీసుకోవాలని మంత్రులు విలేకరుల సమావేశంలో చెప్పడం క్రమశిక్షణతో కూడిన పనేనా అని శ్రీ అర్స్ అన్నారు.

తమ మంత్రివర్గంలో కొందరు మంత్రుల చర్యలను గురించి తాము లెజిస్లేచర్ పార్టీకి తెలుపగలమని, అ తరువాత పార్టీ తీసుకున్న నిర్ణయానికి తాము కట్టుబడివుండగలమని ఆయన అన్నారు.

కర్నాటకలో ఎనిమిదిమంది మంత్రులు సమర్పించిన రాజీనామాలపైన చర్చించడానికి మే 28 న కాంగ్రెసు అధిష్ఠానవర్గం పార్లమెంటరీ బోర్డు సమావేశం జరిపాయని, శాసనసభల ఎన్నికలు పరిగేవరకు పరిస్థితిని విషమం చేయవద్దని మంత్రులకు అధిష్ఠానవర్గం సలహా యిచ్చిందని శ్రీ అర్స్ పేర్కొన్నారు.

శ్రీ అర్స్ చేసిన ఈ ప్రకటన తన మంత్రివర్గంలోని తిరుగుబాటు మంత్రులు తమంత తాముగా వైదొలగితే మంచిదని, లేకపోతే వారిని బర్తరఫ్‌చేయడం జరుగుతుందని స్పష్టం చేయడమేనని పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ నిజలింగప్ప ప్రకటన

మద్రాసు, జూన్ 21— కర్నాటక మంత్రివర్గం పతనంతో సహా రాగల మూడు నాలుగు రోజులలో ఆ రాష్ట్రంలో ముఖ్యమైన రాజకీయ మార్పులు సంభవించగలవని జనతా పార్టీ నాయకుడు శ్రీ నిజలింగప్ప నేడు ఇక్కడ పేర్కొన్నారు.

మంత్రులు పరస్పరం తీసుకాడుకొంటున్నప్పుడు అర్స్ మంత్రివర్గం కొనసాగే హక్కు లేదని అయన అన్నారు.

లోకు వ్యాపారం స్వాధీనానికి కౌన్సిల్‌లో సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్, జూన్ 21 — ధరలు అందుపుకై నిత్యావసర వస్తువుల బోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని ఎం.ఐ.ఐ. సభ్యుడు శ్రీ కె. ఎస్. మహేంద్ర నేడు శాసనమండలిలో సూచించారు.

77-78వ సంవత్సరపు రాష్ట్ర బడ్జెట్‌పై రెండవరోజు సాధారణ చర్చను ప్రారంభించి శ్రీ మహేంద్ర పై సూచన చేశారు.

ధరల పెరుగుదలను అరికట్టడానికి కేవలం కేంద్రప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే సరిపోదని రాష్ట్ర ప్రభుత్వంకూడా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

అత్యవసర స్థితి కాలంలో విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సలర్ పదవులను ఏర్పరించడాన్ని ఆయన విమర్శించారు.

ఉద్యమం రాష్ట్రంలో రెండవ అధికార భాషగా చేయాలని ఈ విషయంపై ప్రస్తుత సమావేశాలలో చర్చించాలని ఆయన కోరారు.

ఈ సంవత్సరం ఏడవ తరగతి కామన్ పరీక్షలలో అధిక సంఖ్యలో విద్యార్థులు తప్పారని, వారిని తిరిగి పాఠశాలలలో చదువుకోవాలని ఆయన కోరారు.

ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ ఎం. మాధవరావు ప్రసంగిస్తూ, ఏడవ తరగతి కామన్ పరీక్షలవల్ల విద్యార్థులు మానసికమైన ఒత్తిడికి గురిఅవుతున్నారని, అందువల్ల ఈ పరీక్షను రద్దుచేయాలని సూచించారు.

పోలీసుల కష్టపడేవున్నవారిని నిర్వీర్యపరిచి, వారి స్థితిగతులను తెలుసుకునే అధికారాన్ని లెజిస్లేచర్‌లకు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఈ అధికారం పోలీస్ స్టేట్ కు మాత్రమే వుంది.

శాసనమండలిలో జనతా పార్టీ ఉపనాయకుడు శ్రీ పై, అదినారాయణరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యంచేసిందని ఆరోపించారు. స్థానిక సంస్థలకు, సహకార, తదితర సంస్థలకు నామినేటెడ్ సభ్యులనే నియమిస్తున్నారని. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగాలని ఆయన అన్నారు. పెరిగిపోతున్న అవినీతిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమేనన్‌కు మాజీ అసెంబ్లీ సభ్యుడుగా మరి నలభై మందితోపాటు పెన్షన్ ఇవ్వమన్నట్టు తి. కేంద్రం వార్త.

రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రుల ఎన్నిక

జైపూర్, జూన్ 21—రాజస్థాన్ అధికార జనతా లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా శ్రీ భైరవ్ సింగ్ షెఖావత్ (ఎం. పి.) నేడు ఎన్నికయ్యారు.

శాసనసభలో జనతాపక్ష నాయకత్వానికి శ్రీ షెఖావత్‌కు, శ్రీ ఆదిత్యేంద్రకు మధ్య పోటీ జరిగింది. జనతా పక్షంలోని 150 మంది సభ్యులంతా రహస్య ఓటింగ్‌లో పాల్గొని శ్రీ షెఖావత్‌ను ఎన్నుకున్నారు.

జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మదులిమాయే నాయకత్వ ఎన్నికకు పరిశీలకుడుగా హాజరయ్యారు. పోటీకి నిలబడిన అభ్యర్థులు ఇద్దరిలో ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయో శ్రీ లిమాయే చెప్పలేదు.

ఓటింగ్ రెండు గంటలపేపు జరిగింది. సాయంత్రం 4.45 గంటలకు శ్రీ లిమాయే నాయకత్వం ఎన్నిక ఫలితాన్ని ప్రకటించారు. శ్రీ షెఖావత్‌ను అభినందిస్తూ శ్రీ ఆదిత్యేంద్ర ప్రసంగించారు.

రాజస్థాన్ జనతాపార్టీ కన్వీనర్ శ్రీ భైరవ్‌సింగ్ షెఖావత్‌కు (ఎం.పి.) రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ ఆదిత్యేంద్రకు మధ్య నేడు పోటీ జరిగింది

శ్రీ షెఖావత్ ఎన్నిక ప్రకటించగానే వందలాది ప్రజలు ప్రభుత్వ హాస్టల్ భవనం లోనికి వెళ్ళి పేదికపైగల శ్రీ షెఖావత్‌ను చుట్టుముట్టి అభినందించి పువ్వు మాలలతో ముంచెత్తారు.

హిమాచల్ ప్రదేశ్‌లో చిన్న మంత్రివర్గం

సిమ్లా, జూన్ 21— హిమాచల్ ప్రదేశ్ అధికార జనతాపార్టీ నాయకుడుగా నేడు శ్రీ శాంతకుమార్ ఎన్నికయ్యారు.

నాయకత్వ ఎన్నిక తరువాత ఆయన విలేకరులతో ప్రసంగిస్తూ తమ మంత్రివర్గం వినూత్నకమైన పద్ధతిలో చిన్నదిగా వుంటుందని ప్రకటించారు. రాష్ట్రంలో ఎటువంటి స్థిరమైన స్థిరత్వాన్ని ఏర్పాటుచేసి ప్రజల తక్షణ సమస్యలను పరిష్కరించడమే తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

హిమాచల్ ప్రదేశ్‌లో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయమని శ్రీ శాంతకుమార్‌ను రాష్ట్ర గవర్నర్ శ్రీ అమనుద్దీన్ అహ్మద్ ఆహ్వానించారు

వచ్చే నెల 30న శ్రీ ఫెర్నాండెజ్ హైదరాబాదు రాక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21— కేంద్ర కమ్యూనికేషన్లశాఖామంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ వచ్చేనెల మూడవ తేదీన హైదరాబాద్ సందర్శిస్తారు.

యు. పి., యం. పి., బీహార్‌లలో కొత్త ముఖ్యమంత్రుల ఎన్నిక

లక్నో, జూన్ 21— ఉత్తరప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రిగా శ్రీ రామ్‌నరేష్ యాదవ్ (ఎం. పి.) నేడు ఎన్నికయ్యారు. అధికార జనతా లెజిస్లేచర్ పార్టీ నాయకత్వ ఎన్నికకు జరిగిన పోటీలో ఆయన శ్రీ రామ్‌నరేష్‌ను ఓడించారు.

ఉత్తరప్రదేశ్ జనతా లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నికకు పరిశీలకుడుగా వచ్చిన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణ హెగ్డే విలేకరులతో ప్రసంగిస్తూ ఈ పోటీ స్నేహయుతమైన పోటీ అని అభివర్ణించారు.

రాష్ట్ర శాసనసభలో జనతా పార్టీల నాయకులు పక్షయంలో అధిష్ఠాన వర్గం నిర్ణయాలు చేయబోదని జనతా పార్టీ ప్రకటించిన విధానాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

ఈ పోటీ వలన పార్టీలో ఎటువంటి మనస్పర్థలు వుండబోవని ఆయన పేర్కొన్నారు.

శ్రీ హెగ్డే ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చింది వివరించలేదు. అయితే శ్రీ యాదవ్‌కు అధిక సంఖ్యలో ఓట్లు లభించాయని మాత్రమే ఆయన చెప్పారు.

మధ్యప్రదేశ్

భోపాల్, జూన్ 21— మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ కైలాసచంద్ర జోషి నేడు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధికార జనతా శాసన సభ సమావేశంలో ఆయన నాయకుడుగా ఎన్నికయ్యారు.

శ్రీ కైలాస చంద్రజోషి పి రద్దయిన శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు.

జనతాపార్టీ నాయకుల ఎన్నికకు నేడు జరిగిన పోటీలో శ్రీ కైలాస చంద్రజోషి, శ్రీ వక్లేదాకు మొదట రంగంలో వున్నారు. అయితే ఆ తరువాత శ్రీ వక్లేదా పోటీ నుంచి విరమించుకున్నారు. శ్రీ జోషి లెజిస్లేచర్ జనతాపార్టీ నాయకుడుగా ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.

బీహార్ కొత్త ముఖ్యమంత్రిగా శ్రీ కర్పూరి ఠాకూర్

పాట్నా, జూన్ 21 — బీహార్ ముఖ్యమంత్రిగా శ్రీ కర్పూరి ఠాకూర్ ఎన్నికయ్యారు. అధికార జనతా లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో నేడు శ్రీ ఠాకూర్‌ను నాయకుడుగా ఎన్నుకున్నారు.

జనతా పార్టీ నాయకుని ఎన్నికకు పరిశీలకుడుగా వచ్చిన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నానాజీదేశ్‌ముఖ్ ఎన్నిక వివరాలను ప్రకటించారు.

నాయకుని ఎన్నికలో రాష్ట్ర జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ సత్యేంద్రనారాయణ్ సింగ్ (ఎంపిలో ఒకే మెజార్టుతో పార్లో న్నారు. ఎన్నిక రహస్య బాలెట్ పద్ధతిలో జరిగింది.

ఫారెస్ట్ డిపార్టుమెంటు ఆంధ్రప్రదేశ్

ఆత్మకూరు కర్నూలు (జిల్లా)

టెండరు నోటీసు

కర్నూలు జిల్లా యందలి ఆత్మకూరు అటవీ విభాగమునకు చెందిన కూపమందు 1977-78వ సంవత్సరము నందు "డిపార్టుమెంటల్ ఎక్స్‌ప్లాయిటేషన్ స్కీము క్రింద నరకబడిన కలప, వంట చెరకు మరియు వెదురులను అయా అమ్మకపు డిపోలకు" రవాణా చేయు నిమిత్తము లారీలు, తమ పేరిట యుండు లారీ యజమానుల నుండి గాని రిజిస్టరుడు చేయబడిన లారీ సంస్థల నుండిగాని "పల్లు టెండరులు" కోరడమైనది.

టెండరులు ఈ క్రింది అడ్రసుకు 30-6-77 తేదీ సాయం 3 గంటలలోపల చేరునట్లు పంపవలయును.

"శ్రీ వి. భోలిరెడ్డి, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, ఆత్మకూరు (పి.పి. వెంబడు. 518422) కర్నూలుజిల్లా"

టెండర్లు నిర్ణయించబడిన ఫారములోనే పంపవలయును. టెండరు ఫారం కొరకు ఒక్కొక్కదానికి రు. 10-50 పైచలాన్సు (టెండరు ఫారం విలువ రు 10/- పోస్టు టాక్సు 0.50) కర్నూలుజిల్లాలోని ట్రెజరీలో "822 క్యాషు రెమిటెన్సెస్-ఫారెస్ట్ రెమిటెన్సెస్ ఆఫ్ ఆత్మకూరు డివిజన్" క్రింద చెలానాకట్టి పంపిన చెలానాను దరఖాస్తుపెంట ఆత్మకూరు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరువారికి పంపుకొనిన యెడల పంపిన ఫారం పంపబడును

టెండరు నోటీసు మరియు షరతులు మరియు వివరములు వగైరాలు, ఆత్మకూరు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు వారివల్ల పొందవచ్చును.

(సం) వి. భోలిరెడ్డి

ఆత్మకూరు డివిజనల్ ఆఫీసర్

పి. పి. వెం. 518422

తి. 12-6-77. కర్నూలు జిల్లా

వర్గీకృత ప్రకటన

టెండరు నోటీసు

(మూడవ పిలుపు)

ఎంబాయితి సమితి, —

ఆర్.పి.నెం. డి. 3413/76 [illegible]

మొదవ ఎంబాయితి సమితిలోని [illegible] ఆయుర్వేద వైద్యశాలకు 1976-77 సంవత్సరానకు ఆయుర్వేద ఔషధము రు. 2000/- లకు విక్రయించుటకై ప్రభుత్వామోదం పొందిన కంపెనీ దర్శనుండి సీలుచేసిన టెండర్లు 30-6-77 తేదీ సాయం 4 గంటలలోగా మొదవ ఎంబాయితి సమితి బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరుగారికి గాని లేదా వారిచే నియుక్తులైన వారికి, గాని ఈ కార్యాలయమందు అందజేయగోరబడుచున్నారు. హాజరయిన టెండరు దారులవారు సమీపిలో పదరు సిద్ధు టెండర్లు ఆదేరోజున సాయం 4 గంటల 30 నిముషములకు తెరువబడును. టెండరు ఆమోదింపబడిన తేదీ నుండి వారమిలోపుగా మందులు సప్లయి చేయుండవలెను. ఇంకా వివరములు కార్యాలయము ఆఫీసుపనివేళలలో తెలుసుకొనవచ్చును.

(సం) వి. వి. కృష్ణారావు,

సంయుక్త వికాసాధికారి మొదవ-

ఆంధ్రా క్రిస్టియన్ కళాశాల, గుంటూరు

(వగలు మరియు సాయంత్రం)

18-6-1977 తేదీ ప్రకటించబడిన ప్రకటనకు వాక్షికంగా చేయబడిన దిగువ మార్పులు గమనించవలెను.

1. 1977-78 విద్యాసంవత్సరమునకు కళాశాల 20-6-1977 నుండి బదులుగా 29-6-1977 తేదీ ఉ॥ గం॥ 9.40 లకు తెరిచి తెరవబడును. (సాయంత్రం కళాశాల సాయంత్రం గం॥ 6.00 లకు) సీనియర్లందరికి రెగ్యులర్ క్లాసులు 29-6-1977 నుండి ప్రారంభమగును
2. జూనియర్ ఇంటర్మీడియేట్ క్లాసులకు ప్రవేశములు 1-7-1977 నుండి ప్రారంభమగును. జూనియర్ ఇంటర్మీడియేట్ క్లాసులకు కళాశాల అవరణలో పూర్తిచేయబడిన దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేది : 2-7-1977
3. మొదటి సంవత్సరం బి.ఎ/బి.ఎస్‌సి/బి.కాం మరియు ప్రీవియస్ (ప్రివియస్)లో యం.ఎ. కు ప్రవేశములు తేది— 6—77 నుండి ప్రారంభమగును. బి.ఎ/బి.ఎస్‌సి/బి.కాం మరియు ఎం.ఎలకు కళాశాల అవరణలో పూర్తిచేయబడిన దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేది 24—6—77.
4. ఖాళీ దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టస్ కొరకు రు. 1/- రొక్కంగా లేక రు. 1-75 మనీఆర్డరు ద్వారా చెల్లించి కళాశాల కార్యాలయము నుండి పొందవచ్చును.

డా. జి. కె. మ్యూల్

ప్రి

ఆగ్నేయ రైల్వే

రైల్వేవారిస్థలములోవున్నరోళ్లు, కార్టు-ట్రాక్స్ మరియు కాలిదారులు మూసివేత

వా లేరు, రాయగడ, కంటబంజిమరియు వాల్రేరు లోకోపెటిల్మెంటు మినహా మిగిలిన పెటిల్మెంటులపైగల స్టేషనుల వద్ద ఆగ్నేయు రైల్వే హద్దులలోవుగల ప్రైవేటు రోళ్లు, కార్టు-ట్రాక్స్ మరియు కాలిదారులు 30-6-77 తేదీ ఉదయం గం 6.00 లతో ప్రారంభమై 24 గంటలపాటు పబ్లిక్‌కు మూసివుంచబడును.

తెల్ల వెంట్రుకలు

మా కేశరంజన్ ఆయుర్వేదిక్ హెయిర్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను స్వభావసిద్ధమైన వల్ల వెంట్రుకలుగా మార్చును. అది మెదడు, కండ్లకుకూడా టానిక్‌లాంటిది. నమ్మకము కుదరనిచో డబ్బు వాపసు గ్యారంటీ. ధర రు. 12/-

తెల్ల మచ్చలు

స్వైత్రి కాబూటీ మూడురోజులలో రంగు మార్చును. త్వరితగతిని సమాలంగా నయం చేయబడుతుంది. ప్రచారం కొరకు ఒక సీసా ఉచితం.

Shyam Ayurved Bhavan
(S. S. 7)
P.O. KATRI SARAI. (Gaza)

రాజన్ కేసులో మరి ఇద్దరు పోలీసు అధికారుల అరెస్టు

కోటికోర్. జూన్ 22 — రాజన్ కేసు సందర్భంగా మరి ఇద్దరు పోలీసు అధికారులను అరెస్టు చేశారు.

వీరిలో ఒకరు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ టి ఒ కన్నిరామన్ సంబియార్ కాగా రెండవ వ్యక్తి మాజీ సర్కిల్ ఇన్‌స్పెక్టరి శ్రీ ఎన్.టి మోహనన్. శ్రీ మోహనన్ ప్రస్తుతం సస్పెన్షన్‌లో వున్నారు.

వీరిద్దరిని విన్న చీఫ్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్‌ముందు హాజరు పరచగా నేటి వరకు వీరిని జ్యూడిషియల్ కస్టడీలో వుంచవలసిందిగా ఆయన ఆదేశించారు.

ఈ ఇద్దరి అరెస్టుతో రాజన్ కేసు సందర్భంగా అరెస్టు అయిన వారి సంఖ్య ఎడుకు పెరిగింది ఈ ఎడుగురు పోలీసు అధికారులపై విన్న కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు.

"రాష్ట్ర ప్రభుత్వం ధరల అదుపుకు తగు చర్యలు తీసుకొన్నది"

శాసనమండలిలో శ్రీ సుబ్బారాయుడు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. జూన్ 22 — నిత్యావసర వస్తువులు సులభంగా లభ్యమయ్యేందుకు ధరలు అదుపునకు రాష్ట్ర ప్రభుత్వం తన పరిధికి లోబడి అవసరమైన అన్ని చర్యలను తీసుకొన్నదని రాష్ట్ర పౌర సరఫరాల, ముసిసిపల్ శాఖ మంత్రి శ్రీ వల్లా సుబ్బారాయుడు తెలియజేశారు.

జూలై, ఆగస్టు నెలలలో ఎర్పడే కొరతను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వంవద్ద లగిన మేరకు వంటనూనెలు, పప్పుధాన్యాల నిల్వలు వున్నాయని ఆయన తెలిపారు.

రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఇంత వరకు 360 టన్నుల వేరుశనగ నూనెను నూనెగింజల్లద్వారా, చౌక దుకాణాలద్వారా వంపిణీ చేసిందని, మిగిలిన నిల్వలను జూలై ఆగస్టు నెలల కొరతకాలంలో వంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు.

వేరుశనగనూనె తదితర నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదలవల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి నేడు శాసనమండలిలో శ్రీ కె. రోశయ్య (కాం) తెచ్చిన వాయిదా తీర్మానానికి సమాధానమిస్తూ శ్రీ సుబ్బారాయుడు ఈ విషయం తెలిపారు.

రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ వస్తు ధాన్యాల కొరతను తీర్చేందుకు గత ఏడాది మే నెల వరకు 6205 టన్నుల మినుములను, 2592.4 టన్నుల తరుదులను, 844 టన్నుల పెసలు, 1302 టన్నుల పెసలు బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేసిందని శ్రీ సుబ్బారాయుడు తెలిపారు. వాటిని నూనెగింజల్ల ద్వారా చౌక దుకాణాలద్వారా విక్రయిస్తున్నట్లు ఆయన చెప్పారు.

వినియోగదారుల అవసరాలను తీర్చేందుకు పెద్దఎత్తున నిల్వలను చేయవలసిందిగా రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్‌ను ప్రభుత్వంకోరిందని మంత్రి చెప్పారు. పౌర సరఫరాల కార్పొరేషన్ ఈ సంవత్సరం 4371 టన్నుల రేషనింగ్ నూనెను కొనుగోలుచేసిందని ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు 1500 టన్నుల ఆవనూనెను, 900టన్నుల పోయా నీన్ నూనెను రాష్ట్రానికి కేటాయించిందని మంత్రి చెప్పారు. ఇటీవల కేటాయించిన ఆవనూనెను శుద్ధిచేసి హైదరాబాద్, విశాఖపట్నం నగరాలలో 8.00 రూపాయల చొప్పున సరఫరాచేస్తున్నట్లు ఆయన చెప్పారు.

నియ్యం సరఫరా గురించి మంత్రి వివరిస్తూ ప్రతి కుటుంబానికి గుర్తింపు కార్డుపై ఐదు సంవత్సరాలలో, గ్రామ ప్రాంతాలలోకూడా 100 కిలోల నియ్యాన్ని సరఫరాచేయడం జరుగుతున్నదని ఆయన చెప్పారు. కావలసిన మేర నియ్యాన్ని విడుదలచేయడానికి కరెన్సీకు పూర్తి అధికార మిచ్చినట్లు మంత్రి తెలిపారు.

ధరలు పెరిగిన మాట వాస్తవమేనని, నిత్యావసర వస్తువుల వంపిణీ ధరల నిర్ణయం కేంద్రానికి సంబంధించిన విషయమని ఆయన అన్నారు. మూడు గింజల పైన, వంట నూనెలు, పప్పు ధాన్యాలపైన లెవీ విధించే విధానాన్ని కేంద్రం చేపట్టలేదని, వంట నూనెలపై లెవీ విధించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సూచనను కేంద్రం అంగీకరించలేదని ఆయన తెలిపారు.

ప్రతిపాదనను పునరాలోచించవలసిందిగా కేంద్రాన్ని రాష్ట్రం మరల కోరుతుందని మంత్రి చెప్పారు.

జౌళి పరిశ్రమ జాతీయానికై రాష్ట్ర చేనేత కార్మికుల కాంగ్రెస్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22 — జౌళి పరిశ్రమను జాతీయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ చేనేత కార్మికుల కాంగ్రెసుకు చెందిన ప్రతినిధివర్గం ఒకటి రాష్ట్ర గవర్నర్‌కు, ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రాలు సమర్పించింది.

వినియోగదారుల అవసరాలకు తగినంత వస్త్రాన్ని న్యాయమైన ధరలకు లభించేందుకు చేనేత కార్మికులకు పూర్తి ఉపాధి కల్పించేందుకు వీలుగా ఈ పరిశ్రమను జాతీయం చేయవలసి వున్నదని విజ్ఞాపన పత్రంలో పేర్కొనబడింది.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వస్త్రుల విధానం మరమగ్గాలను పటిష్ఠత పరచేందుకు రూపొందించినటుగా వుందని ఆ పత్రంలో పేర్కొన్నారు. చేనేత పరిశ్రమలతో సహా కుటీర పరిశ్రమలన్నింటిని ప్రోత్సహిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తరచుగా ప్రకటిస్తున్నది. కాని వస్త్రుల విధానం దీన్నంగా వున్నదని అందులో తెలియజేయబడింది.

పీరెలు, రోపతులు, తదితర వస్త్రాలను చేనేత రంగానికే కేటాయిస్తూ శాసనం చేసి, బట్టతంగా అమలుజరపాలని ప్రతినిధి వర్గం కోరింది. మరమగ్గాలపై తయారయ్యే వస్త్రంపై ప్రతి మీటరుపైన స్టాంపు వేసే పద్ధతిని ప్రవేశపెట్టాలని సూచించారు.

నూలు, రంగులు తదితర ముడిపదార్థాలను పరిశ్రమలమంటి ప్రభుత్వం లెవిగా వ్యాయమైన ధరలకు సేకరించి చేనేత కార్మికులకు వంపిణీ చేయాలని విజ్ఞాపనపత్రంలో తెలిపారు. చేనేత కార్మికుల వద్ద నిల్వవున్న రెండు కోట్ల రూపాయల విలువగల మద్రాసు గళ్ళ వస్త్రాన్ని నైజీరియాకు ఎగుమతి చేసేందుకు వీలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి ప్రతినిధివర్గం విజ్ఞప్తి చేసింది.

చేనేత కార్మికుల వారి వృత్తికి అవసరమైన పరికరాలను కొనుగోలుచేసేందుకు 25 నుంచి 30 శాతం వరకు సబ్సిడీ కొత్త ఋణాన్ని కల్పించాలని అందులో తెలియజేశారు.

రాష్ట్ర చేనేత కార్మికుల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మువ్వల రామారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ వ్రగడ కోటయ్య తదితరులు ఈ ప్రతినిధివర్గంలో వున్నారు.

శ్రీ హనుమాన్ కో-ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్.,

హనుమాన్ జంక్షన్,
కృష్ణాజిల్లా - 521 106.

సవరణ నోటీసు

బిల్ టెండరు నోటీసు నెం. 2/77 Date: 1-6-1977 తేదీ ప్రకటించబడిన 5 బిల్లులు సమలు (i) సుగర్ గోడౌన్ (ii) వర్క్‌షాపు-కం-టూల్ రూమ్ మరియు జనరల్ స్టోర్ షెడ్, (iii) అడ్మినిస్ట్రేటివ్ మరియు గెస్టుహౌస్ బిల్డింగ్స్ (iv) ఆఫీసర్సు క్వార్టర్లు మరియు 5 వర్కర్ల క్వార్టర్ల నిర్మాణము] 11-7-1977 తేదీ మా॥ గం. 3.00 ల వరకు తీసుకోబడును.

తదుపరిగుణంగా దిగువ తెలియపర్చబడిన తేదీలు నిర్ణయించబడినవి.

I టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ : 28-6-1977
II టెండరు షెడ్యూళ్ళు 4-7-1977 నుంచి 7-7-1977 వరకు జారీ చేయబడును ఒరిజినల్ టెండరు నోటీసులో పొందుపరచిన ఇతర షరతులలో మార్పులేదు.

మేనేజింగ్ డైరెక్టర్

తెల్ల వెంట్రుకలు

మా కేశరంజన్ ఆయుర్వేదిక్ హెయిర్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను స్వభావసిద్ధమైన వల్ల వెంట్రుకలుగా మార్చును. అది మెదడు, కండ్లకుకూడా టానిక్‌లాంటిది. నమ్మకము కుదరనిచో డబ్బు వాపసు గ్యారంటీ. ధర రు. 12/-

తెల్ల మచ్చలు

స్వైత్రి కాబూటీ మూడురోజులలో రంగు మార్చును. త్వరితగతిని సమాలంగా నయం చేయబడుతుంది. ప్రచారం కొరకు ఒక సీసా ఉచితం.

Shyam Ayurved Bhavan
(S. S. 7)
P.O. KATRI SARAI. (Gaza)

రు. 5000-00 విలువగల బహుమతులు గెలవండి-ఎంట్రీఫీజు లేదు

సహాయమునకు 78 మొత్తముగల సమూనా.

12	27	24	15
22	17	18	21
19	20	23	16
26	14	13	26

మొదటిబహుమతి: వాచీలు కెమెరాలు, టేప్ రికార్డరీ, రికార్డ్ ప్లేయర్స్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్‌లలో ఏదో ఒక బహుమతి కన్సోలేషన్ బహుమతి: అమెరికన్ డిజైన్ వీరెలు అమ్మకపు ధరపై రు 70/- ఇతర బాటితో వేడుగా వున్న ప్రత్యేక సౌజన్యమునకు మొదటి బహుమతి. అదే విధంగా వున్న సౌజన్యమునకు కన్సోలేషను బహుమతి ఇది ఒక అమ్మకం అభివృద్ధి పథకం. ప్రమోషన్ల నిర్మాణం కొయమైనది. తెల్లకాగితంపై పదహారు బాక్సుగదులను సమూనాలో వున్న విధంగా తయారుచేసి 11 (పదకొండు) నుండి 26 (ఇరవైఆరు) వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి విలువుగా అడ్డంగా అయిదూరాలు ఎలు కూడినా మొత్తం 74 (డెబ్బదినాలుగు) వచ్చునట్లు అమర్చాలి. పలికాలు ప్రకటించబడిన వెంటనే బహుమతి గెలిచినవారు అయా బహుమతులకు పోస్టేజీ, ప్యాకింగ్ ఫీజులు చెల్లించుటకు తెలియజేయబడును. ఎంట్రీలు హిందీ, లేదా ఇంగ్లీషులో పంపండి. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. ట్యాక్సిడ్ డిస్ట్రిక్ట్ దిల్లీలో మాత్రమే. మొదటిదిగా చేరిన ఎంట్రీకు ప్రత్యేక బహుమతిగా రు.101/-లు ఇవ్వబడును. ముగింపు తేదీ: 6-7-77

SWASTIK TEX TILES (AJ-6)
Post Box No. 9016, Delhi - 110032.

టెండరు నోటీసు

R. C. NO. 42/77 తేదీ. 18-6-1977.

ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ ఉపహరించబడిన వస్తువులు చేయుటకు మరియు వస్తువులు సప్లయి చేయు నిమిత్తం ది. 11-7-1977వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు పటుపల్లి గ్రామ పంచాయతీ కార్యనిర్వహణాధికారి గారిచే సిద్ధ టెండర్లు స్వీకరించబడును అదేరోజు సాయంత్రం 5.00 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు పరిశీలించబడును. టెండర్లు ఆమోదించుటలో పంచాయతీకి తుది నిర్ణయము, తదితరం విషయములు గ్రామ పంచాయతీ కార్యాలయమునందు తెలుసుకొనవచ్చును.

	పని వివరము	ఎస్టిమేటు	చెల్లించవలసిన ధరావతు
		రు.	రు.
1.	శ్రీ సుందర లక్ష్మీటాకీస్‌రోడ్డుకు మెటలీ చేయుట	8,000-00	200-00
2.	బండెందొడి నిర్మాణము	10,000-00	250-00
3.	అయ్యగారిపేట అప్రోచ్‌రోడ్డు నిర్మాణము	10,000-00	250-00
4.	వర్రె బజారులోని వర్రె నిర్మాణము	10 000-00	250-00
5.	హరిజనవాడలో బావి నిర్మాణము	6 000-00	150-00
6.	సోమరాజు హనుమంతరావుగారి బజారు రోడ్డు రిపేరు	1 600-00	40-00
7.	పట్టా రామయ్యగారి బజారు రోడ్డు రిపేరు	2 500-00	62-50
8.	మసీదు బజారు రోడ్డు రిపేరు	2 800-00	70-00
9.	పంచాయతీకి 40.W. పిన్ టైపు బల్బులు. 40.W. స్ట్రాంగ్ టైపు బల్బులు 4' ట్యూబ్‌లైట్లు, చౌకీలు, స్టార్టర్లు. వగైరా సప్లయి చేయుట	—	50-00
10.	ఆఫీసుకు స్టేషనరీ సప్లయి చేయుట	—	25-00
11.	4'×3' సైజుగల R. C. C. చెత్త కుండీలు పది (10) సప్లయి చేయుట	—	75-00
12.	అందు లేక ర్యారీ సైకిలు సప్లయి చేయుట	—	25-00

(యం. దేవిడ్)
కార్యనిర్వహణాధికారి
గ్రామ పంచాయతీ, పత్తుపల్లి

ఆకాశవాణి

శుక్రవారం, జూన్ 24

విజయవాడ

ఉ॥ 7-30 లలిత సంగీతం. 7-40 సాహిత్యము. 7.45 చిత్రతరంగిణి. 8.30 వి మహిళా గోపాలం: వీణ. మ॥ 11-45 చిత్రతరంగిణి 2.10 చిత్రతరంగిణి. 6.25 సమయాధారి. 6.30 చిత్రతరంగిణి, 8-00 యువవాణి. 8.30 వెలుగుబాట. 9-30 దక్షిణ ప్రాంత సంగీత పరి: వి. సుగంధ: గానం.

హైదరాబాద్-ఎ

ఉ॥ 6.56 ఆదిలాబాద్ జిల్లా సమాచార లేఖ. 7.30 చిత్రపీమ. 8.30 ఎల్లా కృష్ణ మూర్తి కళాత్మ గానం. మ॥ 11.45 చిత్రపీమ. 1-00 చిత్రపీమ, 2-10 సంగీత మధుర రాగ. జయలక్ష్మి: గానం. సా॥ 8-15 మీరు కోరిన పాటలు. 8.45 సంగీతసుధ: రాగ. జయలక్ష్మి: గానం. 9.30 దక్షిణప్రాంత సంగీత పరి: వి. సుగంధ: గానం.

హైదరాబాద్-బి

ఉ॥ 9-05 ఆరవింద ఎరిక్ : సితార్, రా॥ 9-00 పండిట్ ఓంకారనాథ్ ఠాకూర్ : గానం, యువవాణి ఉ॥ 7-55 యువ ఏనోదివి, చిత్రపీమ సా॥ 5 30 నిజాన సత్రికా కార్యక్రమం (ఉర్దూ). 6-15 కర్ణాటక సంగీతం ఎ. శకీరళ: గానం, 7-05 చైతన్య స్రవంతి

విశాఖపట్టణం

ఉ॥ 7-30 లలిత సంగీతం. 7-45 మధురిమ. మ॥ 12.00 మధుసంగీతి. 1-10 పండిట్ ఓంకారనాథ్ ఠాకూర్ : హిందూస్థానీ సంగీతం. సా॥ 8-15 చిత్రగుంజన్-హిందీ పిలిమ్ పాటలు. 8-30 స్వరమాలిక. 9-30 దక్షిణ ప్రాంత సంగీత పరి: వి. సుగంధ: గానం.

కడప

ఉ॥ 7-30 కర్ణాటక సంగీతం: డి. శేషగిరిరావు: గానం. 8-30 చిత్రమంజరి. మ॥ 1-00 చిత్రహారి, సా॥ 7-00 రాయలసీమ కరలు. వాతావరణం. 8-00 షెడ్యూల్డు కులాల వారికి ఉద్యోగావకాశాలు. 8-05 ఇంద్రధనుస్సు. 9-30 దక్షిణ ప్రాంత సంగీత పరి: వి. సుగంధ: గానం.

జాతీయ వస్త్ర పరిశ్రమ కార్మికుల కాంగ్రెస్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ. జూన్ 22 — జాతీయ వస్త్ర పరిశ్రమ కార్మికుల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన వస్త్ర విధానం మరమగ్గాలను పటిష్ఠత పరచేందుకు రూపొందించినటుగా వుందని ఆ పత్రంలో పేర్కొన్నారు. చేనేత పరిశ్రమలతో సహా కుటీర పరిశ్రమలన్నింటిని ప్రోత్సహిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తరచుగా ప్రకటిస్తున్నది. కాని వస్త్ర విధానం దీన్నంగా వున్నదని అందులో తెలియజేయబడింది.

పీరెలు, రోపతులు, తదితర వస్త్రాలను చేనేత రంగానికే కేటాయిస్తూ శాసనం చేసి, బట్టతంగా అమలుజరపాలని ప్రతినిధి వర్గం కోరింది. మరమగ్గాలపై తయారయ్యే వస్త్రంపై ప్రతి మీటరుపైన స్టాంపు వేసే పద్ధతిని ప్రవేశపెట్టాలని సూచించారు.

నూలు, రంగులు తదితర ముడిపదార్థాలను పరిశ్రమలమంటి ప్రభుత్వం లెవిగా వ్యాయమైన ధరలకు సేకరించి చేనేత కార్మికులకు వంపిణీ చేయాలని విజ్ఞాపనపత్రంలో తెలిపారు. చేనేత కార్మికుల వద్ద నిల్వవున్న రెండు కోట్ల రూపాయల విలువగల మద్రాసు గళ్ళ వస్త్రాన్ని నైజీరియాకు ఎగుమతి చేసేందుకు వీలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి ప్రతినిధివర్గం విజ్ఞప్తి చేసింది.

చేనేత కార్మికులు వారి వృత్తికి అవసరమైన పరికరాలను కొనుగోలుచేసేందుకు 25 నుంచి 30 శాతం వరకు సబ్సిడీ కొత్త ఋణాన్ని కల్పించాలని అందులో తెలియజేశారు.

రాష్ట్ర చేనేత కార్మికుల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మువ్వల రామారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ వ్రగడ కోటయ్య తదితరులు ఈ ప్రతినిధివర్గంలో వున్నారు.

ప్రభుత్వాన్ని సొంతజమీగా పరిగణించిన కాంగ్రెసు

పార్లమెంటులో శ్రీ బిజూపట్నాయక్ ఆరోపణ

న్యూఢిల్లి. జూన్ 22— ప్రభుత్వ వ్యవహారం "సొంత జమీందారీ"గా పూర్వపుకాంగ్రెసు ప్రభుత్వం పరిగణించిందని, ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నంచేసి పెట్టిపోయిందని ఉక్కు-గనుల మంత్రి శ్రీ బిజూపట్నాయక్ విన్న ఆరోపించారు. మాజీ ఆర్థిక మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం. ఇతర కాంగ్రెసు ప్రతినిధులు బడ్జెట్‌పై చర్చలో వాల్గొంటూ జనతా బడ్జెటు స్వతంత్రపార్టీ దృక్పథంతో కూడినదని చేసిన విమర్శలను ఖండించడానికి శ్రీ పట్నాయక్ పార్లమెంటు ఉపయోగపడలేదు తొక్కం కలిగించుకొని ఆ పదంగా చెప్పారు "గుర్తివర్గాల ఛట్రంతో తెలుపబడినవి" వారి కొత్త జనతా ప్రభుత్వంపై ఆ ఆరోపణ చేయడం పవిత్రంగా వుందని శ్రీ పట్నాయక్ అన్నారు.

ప్రభుత్వరంగంపట్ల బడ్జెట్‌లో చిన్న చూపు చూచారని చేసిన విమర్శలకు సమాధానం చెబుతూ ప్రభుత్వరంగ సంస్థలను కాంగ్రెసు ప్రభుత్వం "దొంగల కేంద్రాలుగా" మార్చిందని, ఎస్.టి.సి., ఎం.ఎం.టి.సి. వంటి కొన్ని సంస్థలు, అపారమైన నష్టాలు వివాదించుకొన్నాయని, జాతీయ పెత్తందారులకు పరిధరాలుగా వుపయోగపడాయని ఆయన అన్నారు.

బొగ్గుగనుల వద్ద 120 లక్షల టన్నుల బొగ్గు నిల్వవుండినదని, బొగ్గు కొరతవల్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు దెబ్బతిన్నవి అయిన ఉదహరించారు. తగినంతగా కర్ర నొకర్యం ఎత్తకాలు లేకుండా 180 లక్షల టన్నుల అదనపు దాన్యాలు నేకరించిన విషయం ఆయన గుర్తుచేశారు.

రాజ్యసభలో ప్రణాళిక శాఖ మాజీ మంత్రి డాక్టర్ శంకర్ ఘోష్ చర్చను ప్రారంభిస్తూ, వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని జనతా పార్టీ చేసిన ప్రకటనకు విరుద్ధంగా, ప్రయివేట్ రంగానికి ఎక్కువ రాయితీలు ఇవ్వడం ఒక్కటే బడ్జెట్‌లో విశేషమని అన్నారు.

జనతా పార్టీ సభ్యులు శ్రీ కె. ఎస్. హెగ్డే, శ్రీ కపూర్‌లాల్ గుప్తాలు లోక్ సభలో ప్రసంగిస్తూ 20 వేల రూపాయలకు పైగా ఆదాయం వచ్చే వారికి మాత్రమే 15 శాతం హైయర్‌టాక్స్ సర్చార్జి వర్తింపజేయాలని కోరారు. వీటికి పైన రెండు లక్షలు, మూడు లక్షల మోటారు బహుమతులపై వెంటనే సమ్మలను ఉపసంహరించుకోవాలని శ్రీ హెచ్. వి. కామత్ కోరారు.

50 కోట్లకు పైబడిన డిపాజిట్లుగల బ్యాంకులు

జాతీయకరణ ప్రసక్తి లేదట

న్యూఢిల్లి. జూన్ 22— యాభై కోట్ల రూపాయలకు పైగా డిపాజిట్లున్న బ్యాంకులను జాతీయంచేసే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం ముందు లేదని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ హెచ్.ఎం. పటేల్ విన్న రాజ్యసభలో విల్లడించారు.

జాతీయం చేసిన బ్యాంకులను తిరిగి ప్రయివేట్ యజమానులకు అప్పగించే యోచన కూడా లేదని డాక్టర్ జడ్. ఎ. అహ్మద్ వేసిన ప్రశ్నకు శ్రీ పటేల్ సమాధానం చెప్పారు.

గత మార్చి నాటికి రిజర్వు బ్యాంకి నివేదిక ప్రకారం ఏడి ఇండియన్ ప్రయివేట్ బ్యాంకులు, ఏడు విదేశ బ్యాంకులు యాభై కోట్ల రూపాయలకు పైగా డిపాజిట్లు కలిగివున్నాయని తెలుస్తున్నదని శ్రీ పటేల్ వివరించారు.

ఇండియన్ ప్రయివేట్‌రంగంలో యాభై కోట్ల రూపాయలకు పైగా డిపాజిట్లు కలిగివున్న బ్యాంకుల పేర్లు:

1. ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్, 2. పంజాబ్, సింధ్ బ్యాంకు లిమిటెడ్, (3) న్యూ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్, (4) విజయా బ్యాంకు లిమిటెడ్, (5) కార్పొరేషన్ బ్యాంకు లిమిటెడ్, (6) ఓరియంటల్ బ్యాంకు ఆఫ్ కామర్స్ లిమిటెడ్ (7) సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, (8) "బ్యాంకు ఆఫ్ రాజస్థాన్ లిమిటెడ్" (9) "బ్యాంకు ఆఫ్ మధుర లిమిటెడ్" (10) అమ్మ-కాశ్మీర్ బ్యాంకు లిమిటెడ్.

నేత పర్వంగా రాజ్యసభ రజతోత్సవాలు

శ్రీ జట్టిచే గ్రంథావిష్కరణ

న్యూఢిల్లి. జూన్ 22—రాజ్యసభ రజతోత్సవాలు పార్లమెంటు భవనం సెంట్రల్ హాలులో విన్న సత్రపర్వంగా జరిగాయి.

ఈ సందర్భంగా ప్రచురించిన "ఉభయ శాసనసభలలో ఎగువ సభ పాత్ర" అనే గ్రంథాన్ని జాతీయ రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి విడుదలచేస్తూ, ఈనాడు అన్ని ప్రముఖ దేశాలలోను ఎగువసభ, దాని వ్యవస్థలలో సమస్త్వం లేకుండా రాజ్యాంగబద్ధమైన ప్రాముఖ్యతలో ఒక భాగంగా రూపొందింది అని అన్నారు.

మనదేశంలో చారిత్రక అవసరాల దృష్ట్యానేకాక, పెడరల్ నమూనా ప్రభుత్వలోని ప్రత్యేక అవసరాల దృష్ట్యా కూడా కేంద్రంలో ఎగువసభ ఉండటానికి విషయాన్ని ఆమోదయోగ్యంగా పరిగణిస్తున్నారని శ్రీ జట్టి అన్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ముఖ్యంగా, పెడరల్ ప్రభుత్వంలో ప్రస్తుతం ఎగువసభ అవసరం, ప్రాధాన్యం బాగా గుర్తింపు పొందాయి అని ఆయన పేర్కొన్నారు.

ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ రాజ్యసభ రజతోత్సవాలను మొదటగా ముద్రించిన తపాలా బిళ్ళను, మొదటి రోజు కవరును విడుదల చేశారు.

శాసన నిర్మాణం, తదితర అవసరాయకమైన రంగాలలో తనకు రాజ్యాంగంలో కేటాయించిన పాత్రనుమించి రాజ్యసభ నిర్వహించిందని ప్రధాని ప్రశంసించారు.

శాసన మండలిలో జనతాకు ప్రతిపక్షం హోదా

హైదరాబాద్. జూన్ 22— రాష్ట్ర శాసన మండలిలో "జనతా పార్టీ"ని ప్రతిపక్షంగా గుర్తించి, తమకు సీట్లు కేటాయించవలసిందిగా పార్టీ వాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ప్రాసిన లేఖను శాసనమండలి అధ్యక్షుడు శ్రీ పివర్తి వెంకటసుబ్బయ్య తదితరులు వివరించారు.

90 మంది సభ్యులు కల శాసన మండలిలో తొమ్మిది మంది సభ్యులతో జనతా పార్టీ ప్రతిపక్షంగా వ్యవహరించనున్నది.

శాసనమండలిలో జనతాపార్టీ ఉపనాయకుడుగా శ్రీ వై. ఆదినారాయణరెడ్డి విప్‌గా శ్రీ పి. వి. చలపతిరావు వ్యవహరిస్తారు. సాంబలో వి మిగతా సభ్యులు శ్రీమతి పద్మాలక్ష్మి, శ్రీయుతులు వి. రామారావు, డి ఎస్. పి. రాజు, ఎల్. ఎస్. రాజు, ఎం. వి. ఎస్. సుబ్బరాజు, వంశీధర్ బేగ్.

పరిక్షకృత ప్రకటనలు

టెండరు నోటీసు తి. 20-6-77

గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ
తి. 20-6-77 వ తేదీన సాయంత్రం గం. 4-00 ల వరకు 600 స్క్రూపైపు. 40 బాల్సు ఇత్తడి కాక్ గల బల్బులు సరఫరా చేయుటకు దిగువ పంక్తిలో చేసిన వారిచే సిద్ధ టెండర్లు స్వీకరించబడి. అదేరోజు సాయంత్రం గం 4-30 గంటలకు తెరువబడును. డిపాజిట్టు రు. 75-00లు చెల్లించవలెను

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

EDUCATIONAL

రేడియో అండ్ టెలివిజన్ కోర్సు

2 సంవత్సరముల టెలివిజన్ మరియు రేడియో కోర్సునకు 10వతరగతిలేక సమానమైన అర్హతలగల శ్రీ పురుష అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ సంవత్సరము నుండి టెలివిజన్ కోర్సు పూర్తి ప్రాక్టికల్ పనులతో ప్రారంభింపబడుచున్నది.

26 సెపల్ స్టాంపులు అంటించిన 9' ×4" సైజు కవరును పంపి ప్రాస్పెక్టస్ పొందవచ్చును.

పెక్టరీ, సవహార్ ఎలెక్ట్రానిక్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్, మాసిపురుగాడు ఎదుట, బందరు రోడ్డు, విజయవాడ-2

టెండరు నోటీసు

కొల్లపూడి గ్రామపంచాయతి
Roc. No. 202/76B

తెనాలితాలూకా కొల్లిపర గ్రామ పంచాయతీ ఎరియాలోగల ఈ క్రింద పదిహారించిన పనులు చేయుటకుగాను ది. 4-7-77 తేదీ సోమవారము పాయంత్రము 3-00 గంటలకు కొల్లిపర గ్రామ పంచాయతీ ఆఫీసు దగ్గర పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే రిజిష్టరుకంట్రాక్టర్లవద్ద నుండిసీల్డు టెండర్లు తీసుకొనబడును. సదరు సీల్డు టెండర్లు టెండరుదార్ల సమక్షములో అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు తెరువబడును. తదితర వివరములు ఆఫీసు పని చేయుకాలమందు తెలుసుకొనవచ్చును.

వివరము:

1. రు. 64,650/-లు విలువగల పెటలు రోడ్డు 6: ధరావతు సూటికి 5% చెల్లింపవలెను.
2. రు. 6,610/- విలువగల రబ్బిషు రోడ్డు 1: ధరావతు సూటికి 5% చెల్లింపవలెను.
3. రు. 2,840/- విలువగల మంచినీటి పంపులు బిగించుట: ధరావతు సూటికి 5% చెల్లింపవలెను.

(సం) ఎస్. మహమ్మదాలి.
ఎగ్జిక్యూటివు ఆఫీసరు,
గ్రామ పంచాయతీ, కొల్లిపర

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

[50] ఫారం S. T. U.
స్కీము నెం. 518/77

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల చట్టం 1964 యొక్క 315 వ రూలు)

సమర్థవంతమైన, యుక్తమైన, లాభసాటియైన, సక్రమమైనపద్ధతులలో సమన్వయీకృతమైన రోడ్డు రవాణా సర్వీసు కలుగజేసే ప్రయోజనం దృష్ట్యా ప్రజా ప్రయోజనాలకు అవసరమైనట్లుగా ఈ క్రింది షెడ్యూలు I లో తెలియజేయబడిన ఎరియా/రూటులకు సంబంధించిన రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసును ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నడిపి నిర్వహించాలని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రా

రాజకీయపార్టీలకు రేడియో, టెలివిజన్‌లలో అవకాశం

—భవిష్యత్‌లోకూడా వుంటుందని శ్రీ అద్వాని వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 22— భవిష్యత్‌లో జరిగే అన్ని ఎన్నికలలోను రాజకీయ పార్టీలకు రేడియో, టెలివిజన్ ప్రసారాలలో అవకాశం కల్పించడం జరుగుతుందని సమాచార, ప్రసార శాఖల మంత్రి శ్రీ ఎల్. కె. అద్వానీ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఈ సమస్యపై పెక్కు ప్రశ్నలకు జవాబిస్తూ, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన కార్యక్రమం ప్రభావాన్ని అంచనావేసి, ఏవయినా లోపాలుంటే తొలగించడం కోసం పర్యవేక్షణ గుర్తుపెట్టుకున్నదని శ్రీ అద్వానీ చెప్పారు. ఈ కార్యక్రమానికు మంచి ప్రోత్సాహం లభించిందని, ముఖ్యంగా గ్రామీణప్రాంతాలవారు వీటిని ప్రశంసించారని ప్రాతమిక పద్దే తెలుపుతున్నదని ఆయన చెప్పారు.

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగాపొందిన అనుభవం ప్రాతిపదికగా భవిష్యత్తులో ఎన్నికలలో కార్యక్రమాలు నడపించగలమని శ్రీ అద్వానీ తెలిపారు.

ఆకాశవాణి, దూరదర్శన్‌లు కొన్ని ఇబ్బందులను ఎదుర్కొన్నాయని, అయితే వాటిని అధిగమించాయని మంత్రి అన్నారు.

దూరదర్శన్‌ను సమగ్రంగా వినియోగించడానికి ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో అన్ని రాజకీయపార్టీలు పూర్తిగా సహకరించాయని శ్రీ అద్వానీ చెప్పారు.

కేబినెట్ సెక్రటేరియెట్ రీసెర్చి విభాగం చర్యలు

మంత్రివర్గం నిర్ణయాలకు వెందిన పరిశోధన, విశ్లేషణా విభాగం తన అధ్యయనం మీద వ్యవహరించిందనడానికి ఇంతవరకు ఏదీ లేదని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో లిఖిత పూర్వక సమాధానమిస్తూ తెలియజేశారు.

ఈ విభాగానికి దేశంలో నిర్వహించే అధికారంలేదని. విదేశీ గూఢచారులకు సంబంధించి సమాచారాన్ని సేకరించే సందర్భంలో మాత్రమే అది దేశంలోని వివరాలపై వివరాలు సేకరిస్తుందని శ్రీ దేశాయ్ చెప్పారు.

ఈ సంస్థను పునర్నిర్మించి, తిరిగి సమీక్షించడానికి నిర్ణయించి గైకొన్నట్లు ఆయన వెల్లడించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్

శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు ప్రభుత్వం అసాధారణమైన సౌకర్యాలు కల్పించలేదని, ఈ విషయంలో ప్రభుత్వం విస్తృతమైన పరిశీలనను ఎదుర్కొంటున్న విషయం తెలియదని శ్రీ మొరార్జీ నేడు లోక్‌సభలో శ్రీ తంగెడ్ల సమాధానం ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ఆయన ఆరోగ్యం దృష్ట్యా, జాతీయ స్థాయిలో ఆయన ప్రముఖుడైన దృష్ట్యా, కొన్ని సౌకర్యాలు కల్పించామని శ్రీదేశాయ్ తెలిపారు.

ప్రసిద్ధ సినీనటుడు శ్రీ సత్యనారాయణకు బిరుద ప్రదానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 22—నుప్రసిద్ధ సినీనటుడు శ్రీ కైకాల సత్యనారాయణకు "కళావాహిని" వారు "నవరస నటనా సార్వభౌమ" బిరుద ప్రదానం చేశారు.

మొన్న రాత్రి ఆంధ్ర సారస్వత పరిషత్తు హాలులో శ్రీ సత్యనారాయణకు ముఖ్యఅతిథి రాష్ట్ర చేనేత సహకార మంత్రి శ్రీ కె. వి. శేషయ్య సంస్థ ఏటేటా సత్కరించిన బిరుద ప్రదానం చేశారు.

సభకు రంగస్థల శ్రీమతి మాదిరెడ్డి సులోచన అధ్యక్షత వహించారు.

సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా యువకులకు ఏర్పాటు చేసిన సాంస్కృతిక పోటీలలో విజేతలైన వారికి వర్ధమాన వీణీనటి కుమారి మాధవి బహుమతి ప్రదానం చేశారు.

శ్రీ పి. ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రి సన్మాన పత్రం చదివారు. డాక్టర్ పి. నారాయణరెడ్డి ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. తర్వాత ఆకాశవాణి కళాకారులు శ్రీ వి. సత్యనారాయణ, శ్రీ కోకా రామారావు, శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి ప్రభృతులు శ్రీ సత్యనారాయణ ప్రతిభా కౌశలాన్ని వివరించారు.

సంస్థ కార్యదర్శి శ్రీ కోదండరామశాస్త్రి వివేదిక సమర్పించారు. తనకు జరిగిన సన్మానానికి శ్రీ సత్యనారాయణ సముచిత రీతిలో సమాధానం చెప్పారు.

విశాఖజిల్లాలో సేవా సహకార సంస్థలు సాధించిన ప్రగతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 22—విశాఖ జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ షెడ్యూల్డ్ కులాలు, తదితర వెనుకబడిన తరగతుల వారి సాంఘిక, ఆర్థిక అభ్యున్నతికోసం అవిరళ కృషి చేస్తున్నాయి.

ఈ జిల్లాలోని వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ ఇంతవరకు 1204 మంది కివాణిజ్యబ్యాంకులద్వారా10,31,872 రూపాయల మొత్తాన్ని ఋణాల రూపంలో మంజూరు చేసింది. మారుమూల గ్రామాలలో నివసిస్తున్న 204 మందికి సౌనైటీకి నేరుగా 1,74,600 రూపాయల మొత్తాన్ని మంజూరు చేసింది.

షెడ్యూల్డు కులాల సేవా సహకార సంఘం ఇంతవరకు 2,949 మందికి 31,27,203 రూపాయల మొత్తాన్ని వాణిజ్య బ్యాంకుల ద్వారా మంజూరుచేసింది. మారుమూలగ్రామాలలో నివసిస్తున్న 535 మంది షెడ్యూల్డ్ కులాలకు చెందినవారికి నేరుగా 4,48,689 రూపాయల మొత్తాన్నిమంజూరు చేసింది, ఈ సంస్థ షెడ్యూల్డ్ కులాల వారికి గ్రామాలలో సామూహిక ఇరిగేషన్ బావులు త్రవ్వించుకొనడానికి 4,92,000 రూపాయల మొత్తాన్ని ఇచ్చింది.

ఈ సభకంకింద మంజూరుచేసిన 50 కారం ఋణం క్రమేణా వడ్డీగా మార్చుచెందుతుంది. విశాఖజిల్లా చోడవరంలో రెండులక్షల రూపాయల అప్పుతో బ్యాంకేతర గాజాగుడ్డ ఉత్పత్తికేంద్రాన్ని, నెల్లిమర్లలో లక్ష రూపాయల అప్పుతో ఎక్సర్ సైజు వస్త్రాల ఉత్పత్తికేంద్రాన్ని నిర్మించడం కాకా వారు నిర్మించారని సదుపాయ్ర వసతకం నిధుల మొత్తాలతో వీటిని నిర్మించడం జరిగింది. ఈ కేంద్రాలను షెడ్యూల్డు కులాల కోవరేటివ్ సైనాస్ కార్పొరేషన్ కు అప్పగిస్తారు.

షెడ్యూల్డుకులాల కోవరేటివ్ సైనాస్ కార్పొరేషన్ నిర్వహించే ఈ కేంద్రాలలో షెడ్యూల్డు కులాలకు చెందినవారు కార్మికులుగా పనిచేస్తారు.

ఇదే విధంగా అనకాపల్లిలో లక్షరూపాయల అప్పుతో సేవకరి వస్త్రాల ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పి దానిని వెనుకబడిన తరగతుల కోవరేటివ్ సైనాస్ కార్పొరేషనకు అప్పగిస్తారు. జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఓబయ్య యూనిట్లను తనిఖీచేసి, వాటి అభివృద్ధి ప్రతిపాదనలను అందుచేస్తారు.

విశాఖ జిల్లాలోని దుర్భల వర్గాలవారికి జిల్లాలో లీడ్ బ్యాంకుగా పనిచేస్తున్న స్టేట్ బ్యాంకు చేటట్టిన లీడ్‌బ్యాంకు పథకం ద్వారా పెద్ద ఎత్తున ఋణాల మంజూరీ కార్యక్రమాన్ని నిర్వహించే ప్రతిపాదన ఒకటి వున్నది.

మారుమూలగిరిజన గ్రామాలలో మూడు ఆశ్రమ పాఠశాలలు

విశాఖపట్నం జిల్లా వింతపల్లి ఎజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలలో మరి మూడు ఆశ్రమం పాఠశాలలను ప్రారంభించడానికి విస్తృత గిరిజన అభివృద్ధి ఎజెన్సీ సంకల్పించింది వీటిని పస్పర్ల, బలపం, జాజంపాలెం గ్రామాలలో ఏర్పాటుచేస్తారు.

ఐ.టి.డి.ఎ. ఈ పాఠశాలలకు విడి విడిగా ఎటా 60 వేల రూపాయల మొత్తాన్ని మంజూరు చేస్తుంది, ఈ మొత్తాన్ని మారుమూలల వున్న గిరిజన గ్రామాలవుంది పాఠశాలలకు వచ్చే 60 మంది బాలబాలికలకు భోజనవసతి కల్పించడానికై వినియోగిస్తారు.

హైదరాబాద్‌లో "రుధిర జ్యోతి" కావ్య సమీక్ష సభ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22—కల్పనా జగత్తులో విహరిస్తున్న తెలుగు కవితను సామాజిక వాస్తవ పరిస్థితితో సమన్వయించడానికి కృషిచేసిన తొలి కవులలో శ్రీరంగం నారాయణబాబు ఒకరని ప్రఖ్యాత కవి శ్రీ కుందుర్తి ఆంజనేయులు అభిప్రాయపడ్డారు.

ఇక్కడి శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో "ఫ్రీవర్స్ ట్రెండ్" ఏర్పాటుచేసిన "రుధిర జ్యోతి" కావ్య సమీక్షసభకు అధ్యక్షత వహిస్తూ ఆయన ఈ వివరాలు చెప్పారు.

శ్రీ కె.శివారెడ్డి కావ్యాన్ని సమీక్షిస్తూ, సామాజిక స్పృహతో వ్రాయాలనే తపన వున్న మహాకవి నారాయణబాబు అన్నారు.

శ్రీ వి. మధుసూదనరావు వందన సమర్పణ చేశారు.

ఒరిస్సాలో

శ్రీ రౌత్రాయ్ మంత్రివర్గం ఈ 26న పదవీ స్వీకారం

భువనేశ్వర్, జూన్ 21—ఒరిస్సా అధికార జనతా లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా శ్రీ బీజుపట్నాయక్ రౌత్రాయ్ నేడు ఢిల్లీకి విమానంలో వెళ్ళారు. ఆయన వెంట ఒరిస్సా జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ విశ్వనాథ పండిట్ జనతా ఎం. ఎల్. ఎలు హరిప్రసంత్రా దాష్పాత్ర, శ్రీ ప్రభాసచంద్రమహాంతీ, శ్రీ శ్రీకాంతజెనాలు కూడా వెళ్ళారు.

లెజిస్లేచర్ జనతా పార్టీ నాయకుడుగా శ్రీ రౌత్రాయ్ ఎన్నికకాగానే, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ విశ్వనాథ పండిట్ రాష్ట్ర గవర్నర్ శ్రీ బ్రార్‌కు ఈ విషయాన్ని తెలియజేశారు.

ఒరిస్సాలో జనతా పార్టీ మంత్రివర్గం జాతీయస్థాయిలో జనతాపక్షంపక్షాల సంఖ్యలో సగం కాకపోవడానికి మించిపోయిందనడానికి పార్టీ కార్యవర్గం నిర్ణయించినందున, తమ మంత్రివర్గంలో 15 మందికి మించి వుండరని శ్రీ రౌత్రాయ్ అన్నారు. అయితే, ఈ విషయం దసమ పదలించాలని తాము పార్టీ అధిష్టానవర్గాన్ని కోరగలమని ఆయన పేర్కొన్నారు.

శ్రీ బీజుపట్నాయక్ ఆదివారం ఢిల్లీ నుంచి తిరిగి వస్తారని, ఆయన ఆధ్వర్యంలో మంత్రివర్గం ఏర్పడుతుందని ఆయన అనుచరులు తెలిపారు.

నెల్లూరుజిల్లా మెట్టతాలూకాలసాగుకు కృష్ణా జలాల సరఫరా సాధ్యంకాదు

—అసెంబ్లీలో ముఖ్యమంత్రి స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22—నెల్లూరుజిల్లా మెట్టతాలూకాల సాగుకుకృష్ణా నది జలాలను సరఫరా చేయడం సాధ్యం కాదని ముఖ్యమంత్రి నేడు శాసనసభలో స్పష్టంచేశారు. పోషకలు రెండవదశ పూర్తి అయితేనే ఈ తాలూకాలకు నీరు వస్తుందని ఆయన శ్రీ శ్రీనివాసులురెడ్డి వ్యాప్తపరచిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఇందుకు ఎత్తకాలు ఏర్పడుతయ్యాయి, పెండర్లుకూడా నిరిదామని అన్నారు. కృష్ణ నీటిని మద్రాసుకు సరఫరా చేసే ఎత్తకంలో దీన్ని ముడిపెట్టి లేదన్నారు.

దూగర్ కమిటీలు ఆ వ్యవసాయంలో రైతులకు ఇవ్వాలని కలిగే కష్టనష్టాలున్నట్టు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ రోశయ్యరావు నేడు అంగీకరించారు. కొన్ని చోట్ల రాయి పడడం, కొన్ని చోట్ల రోడు త్రవ్వినా నీరు పడకపోవడంవల్ల ఈ ఇబ్బందులు వస్తున్నాయని శ్రీ శ్రీనివాసులురెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతులకు సబ్సిడీ ఇవ్వాలన్న శ్రీ జనార్దనరెడ్డి మాత నకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు.

పైపులైన్ స్థిర పుంజకోణాలు నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రధానంగా చర్చకు వచ్చాయి. శ్రీ విశ్వంభరరావు వెంకటరత్నం అడిగిన ప్రశ్నకు పరిశ్రమల మంత్రి శ్రీనారాయణస్వామి సమాధానం చెప్పారు. 1976 లో 142 పెనుగాలి పీలి యూనిట్లు రైతులకు రద్దు చేయగా, 1976 లో 19 దేశాలకు, కొత్తవాటికి రైతులకు ఇవ్వలేదని ఆయన తెలిపారు.

ప్రతిపక్ష నాయకులు శ్రీ శ్రీరాములు లేచి యంత్ర పరికరాలు కేటాయించడానికి గుంటూరులో బాయిల్డ్ తయారు చేయడానికి రైతులకు ఇవ్వడం, వారు అయిదు లక్షల రూపాయలు వసూలుచేసి సమర్పించడం ప్రస్తావించారు. అవసరమైతే అవర్తకులను సరిగా తీసుకొస్తామన్నారు.

ఈ విషయాన్ని స్వీకరిస్తున్నామని, తప్పకుండా తర్కించి కొంటామని ముఖ్యమంత్రి హామీఇచ్చారు. గుంటూరులో ఇటువంటి అవకతవకలు చాలా జరిగాయని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

ఎన్ని లైసెన్సులు ఎన్ని తయారు చేసే కమిత్తం ఇచ్చారు. అవి దుర్వినియోగం ఎలా అయ్యాయో స్పష్టమైన ప్రకటన చేయాలని శ్రీ అయ్యపురెడ్డి పట్టుబట్టారు. అందుకు మంత్రి అంగీకరించారు.

ఏట్టడాలలో భూముల గరిష్ట పరిమితి చట్టానికి మినహాయింపుల విషయమై రైతుల ఆందోళన వ్యక్తంచేయడం వేట ప్రశ్నోత్తరాల సమయంలో మరో ప్రధాన అంశం.

శ్రీ ఎమ్. వాగిరెడ్డి అడిగిన ప్రశ్నకు రెవిన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి ఇచ్చిన జవాబుపై చర్చ కొనసాగింది. 149 నిరక్రమణకు, 27 మంది వ్యక్తులకు మినహాయింపులు ఇచ్చినట్టు, కేంద్ర ప్రభుత్వం నూతనపల్ల మేరకు చట్టాన్ని వర్తింప చేయడంలో పూర్తిగా వుంటున్నట్టు శ్రీ నరసారెడ్డి చెప్పారు. ఇంతవరకు హైదరాబాద్‌లో 7,117 హెక్టార్లు, విశాఖపట్నంలో 2,409 హెక్టార్లు, విజయవాడలో 1,148, వరంగల్‌లో 1,204, గుంటూరులో 1,000 హెక్టార్లు స్పెక్టర్ స్థాయిలో అయితే వివిధ దశలలో ఏపారమలను బట్టి ఇన్‌స్పెక్టర్ జనరల్ నిర్ణయిస్తారని ముఖ్యమంత్రి చెప్పారు.

విజయవాడలో శ్రీరామనగర్ రూపా నాయమ్మ ధర్మనిధికి సంబంధించి పీపెంట్ రోడ్డులో శవం లీజ్ విషయమై నిర్యాతులు వచ్చాయని, డిప్యూటీ కమిషనర్ నిధారణ చేశారని శ్రీ రోశయ్యరావు నేడు శాసనసభలో శ్రీ ఓంకార్, శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రశ్నలకు జవాబుచెప్పారు. ఈ విషయమై 1982 మంది పేదలు నడుస్తున్నారని, వారు ఇంకోకొత్తగా జరిగాయని, అవన్నీ ప్రస్తుతం చెప్పాలనుకుంటున్నారని అన్నారు. శ్రీ శ్రీనివాసులురెడ్డి ధర్మకర్తలుగా వుండాలని కూడా మంత్రి అన్నారు.

తహసీల్దార్లకు 166 జీవులు సరఫరా చేయడానికిగాను ఒకకోటి 27 లక్షల అదనపు 224 రూపాయలు మంజూరుచేసినట్టు రెవిన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి నేడు శ్రీ ఎమ్. వాగిరెడ్డి ప్రశ్నకు జవాబుగా తెలియజేశారు. ఈ సంవత్సరం ప్రారంభించి దశలవారీగా ఈ కార్యక్రమం పూర్తిచేస్తారు. ఈసంవత్సరం 33 జీవులు కొనుగోలు చేస్తారు. మూడేళ్ళలో ఎత్తకం పూర్తిఅవుతుంది. ఈ జీవులను వి.ఆర్.ఓ.లు కూడా వాడుకోవడం సాధ్యంకాదని మంత్రి చెప్పారు.

పోలీసు శాఖలో ఉన్నతస్థాయి అధికారుల ప్రమోషన్లు ఇవ్వాలంటే కేంద్ర సర్వీసు కమిషన్ అనుమతివ్వాలి. పదోన్నతి పట్టం వల్ల మిగులు భూమి వున్నట్టు తేలిందని మంత్రి చెప్పారు.

పరిశ్రమలకు మినహాయింపులు ఇచ్చిన చోట మూడేళ్ళలో పరిశ్రమ ప్రారంభించకపోతే, ఆ భూమి ప్రభుత్వానికి పోతుందని కూడా మంత్రి వివరించారు.

పట్టణాల వ్యక్తం చేసిన ఆందోళనకు ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని సమాధానం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని అవ్యవస్థితంచడంలో కాలం పోడిగిస్తున్నదని, అసలు చట్టం వుంటుందో, పోతుందో తెలియదన్నారు. కేంద్రాన్ని ధిక్కరించమనే మాటనను ఆయన తిరస్కరించారు.

పోలీసు శాఖలో విజయాలీ వి. పక్షపాత ధోరణి ప్రోత్సహించే విధిమిత్తం పీపియారిటీ విధిమిత్తం లేకుండా ఒకరిని మూపరిం పెంటెంట్‌గా, వజ్రగిరి నిర్మాణాలీ ఇన్‌స్పెక్టర్లుగా ప్రమోట్ చేసినట్టు ముఖ్యమంత్రి నేడు శ్రీ పి. వి. రావు ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

పోలీసు శాఖలో ఉన్నతస్థాయి అధికారుల ప్రమోషన్లు ఇవ్వాలంటే కేంద్ర సర్వీసు కమిషన్ అనుమతివ్వాలి. పదోన్నతి పట్టం వల్ల మిగులు భూమి వున్నట్టు తేలిందని మంత్రి చెప్పారు.

జనతా పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 21 — అధికారపక్షంలో జనతా కేంద్ర పార్లమెంటరీ బోర్డును పార్టీ అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారీ వాజపేయి నేడు ఏర్పాటు చేశారు.

ఈ బోర్డులో శ్రీ జగజీవన్‌రామ్, ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్, రక్షణ శాఖమంత్రి శ్రీ జగజీవన్‌రామ్, హోం శాఖ మంత్రి శ్రీ చరణ్‌సింగ్, విదేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ అటల్‌బిహారీ వాజపేయి, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ సభ్యులుగా వుంటారు.

హంగేరియన్ రాష్ట్రాలు జనతా పార్టీ అభినందిస్తుంటే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలు విరూపాలయాయని ప్రతిపక్ష కాంగ్రెసు నేత సంతోషం పేర్కొన్నట్టు కొట్టిపారేశారు.

కరీంనగర్ జిల్లాలో పశుగణాభివృద్ధికి 6.74 లక్షలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కరీంనగర్, జూన్ 22—పశుగణాభివృద్ధికి కరీంనగర్ జిల్లాలో అదనపు మూడు కోట్ల 74 లక్షల తిమ్మలతో గొర్రెల పెంపకం కార్యక్రమానికి 33 కాపరి గొర్రెపోతేళ్ళను, మేలుజాతి గొర్రెల ఉత్పత్తి గొర్రెల పెంపకం ఎక్కువగా వున్న అయిదు ప్రాంతాలకు పంపిణీ.

1.61 లక్షల అప్పుతో పందాల పశువైద్యశాలను ఏర్పాటుచేయడానికి పశుసంరక్షణ గైకొన్నారు.

జిల్లాలో ఇంతవరకు 28 సామూహిక గోజాతి గ్యాపస్థానాల నిర్మాణాన్ని పూర్తి చేశారు.

మొక్కలు నాటే కార్యక్రమం

కరీంనగర్, జూన్ 22— మొక్కలు నాటే కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఈ సంవత్సరం చేపట్టడానికి స్థానిక జిల్లా పరిషత్తు పోలీసు అధికారులు. అవసరాలు సమావేశం ఇటీవల జరిగినది.

జిల్లా కలెక్టరు శ్రీ జి. పి. రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేంద్రం ఆదేశాలనుసరించి వచ్చే నెల రెండవ తేదీన "లక్షలాది వృక్షాలు నాటండి" పథకం పాటించవలసిన విధి ప్రకటించారు.

గొర్రి మరలతో వ్యవసాయం

కరీంనగర్, జూన్ 22—జిల్లాలో ఎడు పాముహిక వ్యవసాయ పనులకు గాలి మరలను అమర్చడానికి 1.40 లక్షలతో ప్రభుత్వం ప్రత్యేకంగా హరిజనులకు సబ్సిడీ రూపొందించినది.

వెంగళరావు జాతీయ పరిశోధన మండలివారు రూపొందించిన 'గాలిమర' యంత్రం సహాయంతో విద్యుత్తు కి లేకుండా నీటిని తోడుకోవచ్చు.

మల్యాల సమితిలో పైరులు

కరీంనగర్, జూన్ 22— మల్యాల పంచాయతీ సమితిలో ఖరీఫ్ పంటకాలంలో అధిక దిగుబడినిచ్చేవరి వంగడాలను 1700 హెక్టార్లలో, తొమ్మిది పంచాయతీ హెక్టార్లలో పంకరిణాతి మొక్కజొన్నను, రెండు వందల హెక్టార్లలో జొన్నను, అయిదు వందల హెక్టార్లలో వేరుసెనగను, 15 హెక్టార్లలో ఆముదం వేస్తారు.

రైతులకు ఎరువులను, క్రిమి సంహారక మందులను, విత్తనాలను స్వల్పకాలిక ఋణాలకింద అయిదు లక్షల రూపాయలతో సరఫరాచేశారు. ఋణాలను ఇవ్వనున్నారు.

రైతు మహాసభ

కరీంనగర్, జూన్ 22— ఇటీవల కరీంనగర్ మునిసిపల్ టౌన్‌హాల్‌లో జిల్లా రైతుసంఘం ఎన్నికైన మహాసభను రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షులు శ్రీ పి. వి. కృష్ణారావు ప్రారంభిస్తూ వ్యవసాయ ఉత్పత్తి పెంచడానికి ఆధునిక పద్ధతులు అవలంబించాలని సూచించారు.

ఈ సభలో రైతు సంఘానికి కార్యదర్శిగా శ్రీ ఇ. గోపాలరావు, అధ్యక్షులు, శ్రీ వెంకటరెడ్డి, శ్రీ ముక్కు రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు, శ్రీ ఎస్. వంకయ్య, కార్యదర్శి, శ్రీ కె. విఠల్ కోశాధికారి.

డాక్, పోర్టు వర్కర్ల సమ్మె విరమణ

విశాఖపట్నం, జూన్ 22— కేంద్ర కార్మిక శాఖ మంత్రి విశాఖపట్నం పోర్టు, డాక్ కార్మికులతోను యాజమాన్యంతోను చర్చలను జరుపుతున్న దృష్ట్యా కార్మికులు సమ్మెచేసే ప్రతిపాదనను విరమించుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన ఇద్దరు మలేషియన్‌ల మృతదేహాలను విమానంలో కౌలాలంపూర్ తీసుకొని వెళ్ళినట్టు మద్రాసు వార్త.

గుంటూరులో విచిత్రమైన దొంగతనాలు, మోసాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జూన్ 22—దూరప్రాంతాల నుంచి చదువుకోవడానికి గుంటూరుకు కొత్తగావచ్చిన విద్యార్థులను మోసం చేయడం, వారి వస్తువులను తస్కరించడం అతి తరచైన ఉదంతాలు ఇక్కడ వెల్లడి అయ్యాయి.

మొన్న రాత్రి 8 గంటల 15 నిమిషాలకు జనసమ్మర్దంగా వుండే బ్రాడీపేట నాలాగు, అయిదు లైన్ల మధ్య మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షలకు చదవడానికి వచ్చిన విద్యార్థినులు కాలేజి నుంచి హాస్టలుకు వెడుతుండగా ఒక దొంగ ఒక విద్యార్థిని మెడలోని అరు పవర్సుల బంగారు, ముత్యాల గొలుసును తెంచుకొని పారిపోయాడు. ఈ హారం విలువ సుమారు రెండు వేల రూపాయలు.

మరొక చోట అమ్మాయిలు మాట్లాడుకుంటూ పోతుండగా, సుమారు 20 ఏళ్ళకు పైబడి ధామనదాయతో, తెల్ల టిషర్టులు ధరించిన ఒక యువకుడు పైకిలుమీద ఆ అమ్మాయిలకు ఎక్కగావచ్చి ప్రక్కకు వంగి బాకవక్కంగా రెప్పపాటుకాలంలో వారిలో ఒక అమ్మాయి గొలుసు తెంపుకొని కాలుకా కార్యాలయంవైపు పారిపోయాడు. దొంగ దొంగ అని కేకలు వేసినా చుట్టు పక్కల వారెవ్వరు రాలేదు.

పోలీసులు శేము సమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇదే విధంగా ఇటీవల కామ పోలీస్ ఇన్‌స్పెక్టరనని చెప్పుకున్న ఒక వ్యక్తి మెడికల్ ఎంట్రెన్స్‌లో చేరడానికి వచ్చిన ఒక యువకుని భయపెట్టి ఊరంతా తిప్పి 350 రూపాయలు కాజేశాడు. పోలీసులు ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాని ఇంతవరకు ఆ మోసగాని ఆచూకీ తెలియలేదు.

ఇదే విధంగా కర్రలతోకటికీం గుండా దుస్తులను దొంగిలించడం, అర్ధరాత్రి ఇళ్ళలో ప్రవేశించి దోచడం, నగలు దొంగిలించడం, నిద్రిస్తున్న స్త్రీల మంగళసూత్రాలు త్రెంచుకుపారిపోవడం మొదలైన దొంగతనాలు జరిగాయి.

ఈ విధంగా జరుగుతున్న దొంగతనాల వల్ల ప్రజలు ఆందోళన వెలిబుచ్చుతున్నారు.

అగ్నిప్రమాదాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జూన్ 22—మొన్న ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో గుంటూరు ఎ.టి. అగ్రహారంలో అగ్నిప్రమాదంసంభవించి సుమారు 12 వేల రూపాయల ఆస్తి నష్టమైనట్టు డివిజనల్ ఫైర్ ఆఫీసర్ శ్రీ కృష్ణమూర్తి తెలియజేశారు.

ఒక పెద్ద ఇల్లు, అందులోని వస్త్రాలు మంటలలో దగ్ధమయ్యాయి.

పెదనందిపాడులో

మొన్న మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో పెదనందిపాడు గ్రామంలో ఒక పూరిల్లు తగులబడి, వెయ్యి రూపాయల మేరకు ఆస్తి నష్టం వాటిల్లినట్టు ఆయన తెలియజేశారు. వెంటనే అగ్నిమాపక యంత్రాలు వెళ్ళి మంటలను అర్పివేసినట్టు శ్రీ కృష్ణమూర్తి పేర్కొన్నారు.

తపాలా సంచిలో తేలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, జూన్ 22— తుమ్మల దంబి పోస్టాఫీసు నుంచి ఇక్కడకు బస్సుతో వచ్చిన తోలవంది నుంచి ఇక్కడ పోస్టాఫీసులోని బ్రాంచరకు శ్రీ పొండి పురుషోత్తం విప్పుతుండగా అందులో వున్న తేలు రెండుసార్లు అంటు పొడిచింది. వీళ్ళు వేసిన పోస్టులు వందిలో ఈ తేలు 25 కిలోమీటర్లు ప్రయాణం చేసినా అది చావకపోవడం ఒక విశేషం.

తేలు కుట్టిందని బ్రాంచరకు ఒకప్రక్క గోంపెడుతూవుంటే ఆ ప్రక్కనే కౌంటర్ల వద్ద వున్న ప్రజలు ఎకసెక్కాలు నవ్వులు ప్రారంభించారు.

ది విజయదుర్గా కాటన్ ట్రేడింగ్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు

బై పాస్‌రోడ్: గుంటూరు-522003

ఆంధ్ర ప్రదేశ్

షేర్‌హోల్డర్లందరకూ,

29-9-1976 తేదీన జరిగిన కంపెనీ యొక్క అసాధారణ సర్వసభ్య సమావేశంలో తాము చేయబడిన తీర్మానంలో తెలియకపరచినట్లు రెమ్యూనరేషన్ మరియు అదనపు లభ్యముల ప్రకారము 1-10-1976 తేదీ నుంచి అయిదు సంవత్సరాలపాటు శ్రీ అల్లూరి వెంకటేశ్వరరావుగారిని మేనేజింగ్ డైరెక్టరుగా నియామకమునకు అప్రూవలు పొందుట కొరకై, కంపెనీల చట్టం 1956 యొక్క 269, 309, 311 సెక్షను మరియు, అనువర్తించే ఎమైన ఇతర ప్రొవిజన్స్ క్రింద కేంద్ర ప్రభుత్వమునకు ఒక దరఖాస్తు పంపనున్నది. కంపెనీల చట్టం 1956 యొక్క 640-బి సెక్షనుక్రింద ఇందుమూలముగా నోటీసు ఇవ్వబడినది.

(సం) యు.బి.ఎన్. చౌదరి,
సెక్రటరీ అండ్ చీఫ్ అకౌంటెంట్

గుంటూరు
18-6-1977

వర్గీకృత ప్రకటన

పేరు మార్పు

పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం తాలూకా భీమవరం టౌన్, 1వ టౌన్ పోలీసు స్టేషను, ప్రధాన్య హోస్పిటల్ ఎదుట ఉన్న డోరు నెం. 5-20-41 రు నివసించుచూ భీమవరంలోని విజయా బ్యాంక్ లిమిటెడ్‌లో వ్యాపారం నడిచేయుచు, 24 సంవత్సరాల వయస్సు కలిగివున్న లింగంపల్లి అన్నవరం (S/O. సత్యం) అనే నేను నా ప్రస్తుత పేరును 'లింగంపల్లి సత్యనారాయణ' గా మార్చుకొనుచున్నానని యిందుమూలముగా పబ్లిక్‌కు తెలియపరచుచున్నాను

ఇట్లు
లింగంపల్లి అన్నవరం

శ్రీకాకుళం జిల్లా టైపిస్టు, స్టెనోగ్రాఫర్ల సంఘం

శ్రీకాకుళం, జూన్ 22— ఆంధ్రప్రదేశ్ స్టేట్ టైపిస్టులు, స్టెనోగ్రాఫర్ల సంఘం శ్రీకాకుళం జిల్లా యూనిట్ ఇటీవల ఇక్కడ సమావేశమై ఈ క్రింది వారితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ రంగనాథభట్ట, కార్యదర్శి: శ్రీ పి.హెచ్.టి. ప్రసాద్, కోశాధికారి: శ్రీ వి. ఎ. నారాయణ.

మినీబులెట్

వెండి, బంగారం ధరలు

బొంబాయి, జూన్ 22—

బంగారం	687.00
వెండి	1130.00

మద్రాసు మార్కెట్

ఇంగ్లండ్, ఆస్ట్రేలియా తొలి క్రికెట్ టెస్ట్ డ్రా

లండన్, జూన్ 22— ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్ల మధ్య ఇక్కడి లార్డ్స్ స్టేడియంలో జరిగిన మొదటి క్రికెట్ టెస్ట్ డ్రాగా ముగిసింది. వెలుతురు సరిగాలేని కారణంగా చివ్వ ఆటను చివరి ఐదు ఓవర్లు ఆడకుండానే నిలిపివేయవలసి వచ్చింది.

అప్పటికి ఆస్ట్రేలియా ఆరు వికెట్లు నష్టానికి 114 పరుగుల స్కోరుతో బ్యాటింగ్ చేస్తున్నది. ఆస్ట్రేలియా విజయానికి 226 పరుగులు చేయవలసింది.

ఇంగ్లండ్ రెండవ ఇన్నింగ్స్‌లో 306 పరుగులకు ఆలౌట్ అయ్యింది ఇంగ్లండ్ జట్టు స్కోరు 19 పరుగులలో వుండగా, 40 నిమిషాలలో ఆరువికెట్లను ఇంగ్లండు జట్టు పోగొట్టుకుంది. బోథమ్ గ్రేయింగ్ 91 పరుగులు. వూల్మర్ 120 పరుగులు చేశారు.

స్కోర్లు: ఇంగ్లండ్ 210 305. ఆస్ట్రేలియా 296 ఆరువికెట్లకు, 114 పరుగులు.

రెండవ ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ స్కోరు.

అమిస్ బి థాంప్సన్—0. బ్రేస్వెల్ రాబిన్‌సన్ బి—ఒకీఫ్. వూల్మర్ బి థామ్సన్ బి. పాస్కోయే 120 గ్రేయింగ్ బి ఒకీఫ్ బి పాస్కోయే 91. బార్లో ఎల్. బి. డబ్ల్యు. బి పాస్కోయే —5. నాట్ బి. వార్టర్స్ బి వాకర్ 8. రాండల్ బి. మక్కోస్కర్ బి థాంప్సన్ 0. ఓల్డ్ బి వార్టర్స్ బి వాకర్ 0 టిల్టర్ బి మర్ఫీ బి థాంప్సన్ 3. అండర్‌వుడ్ నాటౌట్ 12. విల్లిస్ బి మర్ఫీ బి థాంప్సన్ 0, ఎక్స్‌ట్రాలు 17 మొత్తం 305.

వికెట్ల పతనం:— 1_0. 2_132. 3_224. 4_268. 5_286. 6_286. 7_286. 8_286 9_305

ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్ స్కోరు: రాబిన్‌సన్ బి వూల్మర్ బి టిల్టర్—4. మక్కోస్కర్ బి విల్లిస్—1. థామ్సన్ బి. టిల్టర్ బి టిల్టర్—24. హూక్స్ బి. బి. అండర్‌వుడ్—10. పెరీస్ బి. అమిస్, బి అండర్‌వుడ్—3. ఆర్. మార్ష్—నాటౌట్. ఒకీఫ్—నాటౌట్—8. ఎక్స్‌ట్రాలు—8. మొత్తం 114

అమృతరాజ్ సోదరుల విజయాలు

లండన్, జూన్ 22— ఇక్కడ జరుగుతున్న వింబుల్డన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో విన్న వుదుపుల సింగిల్స్‌లో ఇండియాకు చెందిన శ్రీ విజయ్ అమృతరాజ్ అమెరికాకు చెందిన షేర్‌వుడ్ స్టీవర్ట్‌పై గెలుపొంది, రెండవ రౌండ్‌కు చేరుకున్నారు.

శ్రీ ఆనంద్ అమృతరాజ్ సోమవారం నాడు ఓపెనింగ్ మ్యాచ్‌లో బ్రెజిల్‌కు చెందిన జోస్‌ఎడిసన్ మాండిరోమ ఓడించారు.

మహిళల సింగిల్స్ పోటీలో ప్రస్తుతం వింబుల్డన్ ఛాంపియన్ క్రిస్ ఎవర్ట్ మరో అమెరికన్ డుటా గెరులైటిస్‌ను 6_0, 6_3 స్కోర్లతో ఓడించారు.

మరొక పోటీలో అమెరికాకు చెందిన మార్టినా నవ్రటిలోవా బ్రిటన్‌కు చెందిన గ్లెనిస్ కోల్సను ఓడించారు. కాలిఫోర్నియాకు చెందిన రోసీ కాసల్స్, దక్షిణ ఫ్రికాకు చెందిన టాన్యా హార్ట్ ఫోర్డ్‌పై గెలుపొందారు.

వాలీబాల్ పోటీలలో రైల్వే ఇన్‌స్టిట్యూట్‌పై తూర్పు గోదావరి గెలుపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జూన్ 21— స్థానిక వి. ఆర్. స్టేడియంలో జరుగుతున్న రత్తయ్య మెమోరియల్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో పోర్టుకరి రైల్వే ఇన్‌స్టిట్యూట్ జట్టుపై తూర్పు గోదావరి జట్టు 16_10. 16_18 15_8. 15_12. 15_7 స్కోర్లతో గెలిచింది.

మేయర్స్, ఇన్‌కంటాక్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో, మేయర్స్ జట్టు విజయం సాధించింది. ఎం. సి ఎస్. విజయవాడ జట్టు గుంటూరు జట్టుపై గెలిచింది మరొక మ్యాచ్‌లో విజయవాడ జట్టుపై పశ్చిమ గోదావరి జిల్లా జట్టు విజయం సాధించింది.

గుంటూరులో లీగ్ క్రికెట్ విజేతలకు బహుమతులు

గుంటూరు, జూన్ 22— రెండవవార్షిక ఓపెన్ నాక్‌అవుట్ క్రికెట్ పోటీలను జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి. సి. బి. నాయర్ ప్రారంభోత్సవం చేశారు. స్థానిక బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరిగిన జిల్లా క్రికెట్ అసోసియేషన్ సమావేశానికి శ్రీ పి. హరనాథ్‌బాబు అధ్యక్షతవహించారు శ్రీమతి రేమానాయర్ గుంటూరు జిల్లా క్రికెట్ లీగ్ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు గుంటూరు అపోలో క్రికెట్‌క్లబ్, గుంటూరు స్టార్‌క్లబ్ ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించాయి. బెస్ట్ బ్యాట్‌మన్‌గా అపోలో జట్టులో శ్రీ వై. రామకృష్ణ బెస్ట్ బౌండరుగా కాయిక్రికెట్‌క్లబ్ సభ్యులు శ్రీ గోపాలదాసు ఎన్నికైనారు.

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రజతోత్సవ సారథి శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు, 30 ఏళ్ళ చరిత్రలో ప్రప్రథమంగా లీగ్ పోటీలను జయప్రదంగా నిర్వహించినందుకు జిల్లా అసోసియేషన్ కార్యవర్గాన్ని అభినందించారు

తొలుత అసోసియేషన్ సంయుక్తకార్యదర్శి శ్రీ వేణువారరావు సదస్యులకు స్వాగతం చెప్పి వందనసమర్పణ చేశారు.

కన్యాకుమారి జిల్లా దాన్యాల దొంగరవాణా నిరోధక విభాగానికి చెందిన పోలీసులు కేరళకు లారీద్వారా అక్రమంగా రవాణాచేస్తున్న ఇరవై అయిదువేల రూపాయల విలువైన 98బస్తాల బియ్యాన్ని స్వాధీనంచేసుకున్నటువారగోయిల్ వార్త

మహ్మాదాలీ వివాహం

లాస్‌ఎంజిల్స్, జూన్ 22— ప్రపంచ ప్రఖ్యాత హెవీ వెయిట్ బాక్సింగ్ ఛాంపియన్ మహ్మదాలీ, కాలిఫోర్నియాకు చెందిన, మోడల్‌గా పనిచేస్తున్న శ్వేతజాతి యువతి వెరోనికాపోర్స్‌కు మొన్న లెవ్లా విల్సైర్ హోటల్‌లో వివాహం జరిగింది. ఈ వివాహానికి క్రీడా, చలనచిత్ర రంగానికి చెందిన శ్వేత, నీగ్రో ప్రముఖులు హాజరయ్యారు. మహ్మదాలీకి ఇది మూడవ వివాహం.

ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ గెస్టుహౌస్ క్లబ్ ఆటల పోటీలు

న్యూఢిల్లీ, జూన్ 22— ఆంధ్రప్రదేశ్ గెస్ట్‌హౌస్ రిక్రియేషన్ క్లబ్‌వారు నిర్వహించిన వార్షిక షటిల్ పోటీలు ముగిశాయి.

విజేతలకు లాన్స్‌లో ఏర్పాటుచేసిన సభలో పెవిలియన్ కమిషనర్ భార్య శ్రీమతి సి. బి. రావు బహుమతులు అందజేశారు. సభకు శ్రీ సి. బి. రావు అధ్యక్షత వహించారు.

శ్రీ కె. బి. పత్పేనా వందన సమర్పణ చేశారు.

సభకాల వివరాలు: సీనియర్ సింగిల్స్ ప్రథమస్థానం: డి. మధుసూదన, ద్వితీయ స్థానం: ఎం.బి. తమ్మారావు: సీనియర్ డబుల్స్ ప్రథమస్థానం: డి. మధుసూదన్, పి. రామప్రతాప్, ద్వితీయస్థానం ఆర్. సి. సి. మూర్తి, వి. శివప్రసాద్: జూనియర్ సింగిల్స్: ప్రథమస్థానం: వి. సదాశివరెడ్డి, ద్వితీయస్థానం: రామప్రతాప్,



చర్మవ్యాధులు

(ఆస్త్మా, ఒళ్లు బలహీనతలకు నిపుణులు)

నవ, దొరద. బిల్లలు బిల్లలుగా లేవటం. రంగు, మేహాలు, నల్లమేహాలు. నల్లరంగు, తెల్లమచ్చలు, తెల్లపొడలు, తెల్లచుక్కలు (బొర్లి). బొబలు పొట్లు మాదిరిగా రోజు రావటం. తిమిరి, చురుకు, మోషమచ్చు, ఇంక అన్ని చర్మ వ్యాధులకు, అస్త్మా, దగ్గు, కానం, ఒళ్ళబలం లేనివారు, జీవితనుభంలేనివారు

మా ప్రధాన వైద్యులు

డా॥ ఆర్. వి. రాజన్ గారిని ఆర్. ఎం. పి. (ఇండి)

క్రింది కేంద్రములకు ప్రతి నెల వస్తున్నారు. రోగము గలవారు మా వైద్యులని వెంటనే సంప్రతింది. వారి సలహాతో మందువాడి నయము చేసుకునే దానికి ఈ సదవకాశాన్ని సద్వినియోగపరచండి. సంప్రదించే ఫీజు రూ. 5_00

సంప్రదించు వేళలు: ఉ॥ 9.00 నుండి 12_00; సా॥ 2_00 నుండి 4_00 వరకు

23	విజయవాడ	- మోడరన్‌కేఫ్, సామారంగంచౌక్.
24	గుంటూరు	- ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
25	నెల్లూరు	- శ్రీ కోమల లాడ్జి, జె. జి. స్ట్రీట్.
26	తిరుపతి	- హోటల్ భీమాస్, రైల్వే స్టేషన్ దగ్గర

KARTHIKEYA VAIDYASALAI
PALANI P.O. (624601) Tamil Nadu. TEL: KARTHI KEYA

MINERVA

తెనాలి పట్టణములో

బోంబే డైయింగ్

ఆథరైజ్డ్ రిటైల్ స్టాకిస్టు

నియామకానికై ధరఖాస్తులు కోరబడుచున్నవి. తగిన అర్హత, ఆర్థిక స్థోమత, షోరూమ్ సౌకర్యములుగలవారు వెంటనే సంప్రదించండి.

శ్రీ దుర్గా ఎంటర్ ప్రైజెస్

(బోంబే డైయింగ్ రీజినల్ డిస్ట్రిబ్యూటర్స్)

192, వప్పలత, విజయవాడ_520001. ఫోన్: 76614.

మెస్సర్స్ "లేటెక్స్" వారు మా స్టాకిస్టుగా కొనసాగుట లేదని ఇందు మూలముగా తెలియజేయుటమైనది.

Savita

అధిక దిగుబడికి, అత్యధిక లాభాలకు

హైబ్రిడ్ పత్తి విత్తనములు

తయారీదారులు

మహేంద్ర హైబ్రిడ్ సీడ్స్ కంపెనీ.

జాల్నా - మహారాష్ట్ర.

సంప్రదించండి

మహాలక్ష్మి సీడ్స్

ఓల్డుకలెక్టరేట్, కొత్తపేట, గుంటూరు-522001

PHONE: 24123 - 22038.

పరిశోధన ద్వారా ప్రగతి

మహిళలకోసం విప్లవాత్మకమైన సాధనం

ఎమ్‌బి హెచ్ 104—(బాక్రా హైబ్రిడ్)సంకర పత్తి

ఇది అద్భుతం! విప్లవాత్మకం! ఇది దారంతలు అంత తమ కాయ సంరక్షణకుతగిన పక్షుల్ని పంట ఉనియ్యకుండా చేస్తుంది.

ఇది పెద్ద కంకి తెగులును బరోదిస్తుంది కూడాను.

ఇది 4 అడుగుల పొట్టికలది. అందంగా, దిట్టంగా పంట నాటుతిపోతుంది.

కొంచెం శ్రద్ధ తీసుకుంటే కాలు, ఉమ్మంగా పండుతుంది.

ఒక్కసారి దీన్ని వాడి చూస్తే మీకిక మరేదాని అలోచన రాదు

ఇది నిజానికి రైతుపాలిట వరప్రసాదం.

ఎమ్‌బి హెచ్-104.....మహిళలకోసం నిజమైన పరిశోధనా ఫలితం.

ఎమ్‌బి-104 మరియు ఎమ్‌బి-14 రకాల్లో గూడా అత్యధిమవుతుంది

mahyco

మహాలక్ష్మి హైబ్రిడ్ సీడ్స్ కం. లిమిటెడ్, ఫ్లాట్ నం. 5-5, లక్ష్మీనగర్ ఎక్స్‌టెన్షన్, జాల్నా 431 203

డిస్ట్రిబ్యూటర్లు (1) మెస్సర్స్ ఎరసాని తొట్టంరెడ్డి అండ్ సన్స్, గ్రెయిన్ మార్కెట్, వరంగల్లు-505002. ఫోన్ 536 (2) మెస్సర్స్ జి. వి. కృష్ణమూర్తి అండ్ కో, 7-బి, పి. వి. కె. నాయుడు కూరగాయల మార్కెట్, ట్రంకురోడ్డు గుంటూరు-522003 ఫోన్ 22148. (3) మెస్సర్స్ గొల్లి వెంకట నారాయణసెట్టి, 3/261. బైర్‌మల్ వీధి. నంద్యాల-518501 ఫోన్ 341. (4) మెస్సర్స్ నిమ్మల ప్రభాకరరెడ్డి అండ్ కో, మహాత్మాగాంధీరోడ్డు, అదిలాబాదు-504001 ఫోన్ 222. (5) మెస్సర్స్ రామాహైబ్రిడ్ సీడ్స్ కార్పొరేషన్, గాంధీచౌక్ ఖమ్మం-507001 ఫోన్ 636. (6) మెస్సర్స్ సాయిబాబా ఏజెన్సీస్, 7-1-150 గౌషలారోడ్డు, నిజామాబాదు ఫోన్ 861.

ఎందరెందరికో ఇది

ఇష్టడంలో ఎంతో దర్జా
తాగడంలో ఎంతో మజా

పనామా

గోల్డెన్ టొబాకో వారి ఉత్పత్తి

చట్టబద్ధమైన హెచ్చరిక: సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం STATUTORY WARNING: CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

everest/1014/GTC-II





దాసరి నారాయణరావు

ప్రజలకు నీతి సూత్రాలు చెప్పి ప్రజలనే పీక్కుతినే రాబందుల కథ! చూడండి!

ఇదిగో! నేను పది సూత్రాలు చెబుతాను! బుర్రలో రాసుకో! ఇనపడిందా...

జాబ్‌కు జాబ్ ఆర్ట్ ఫిల్మ్స్ ఓ మనిషి! తిరిగి మాడు!!!

నిర్మాత: బిడ్డి శ్రీహరిరావు

పూర్ణాంగి పిక్చర్స్

NAVRANG

4 వ వారం

కోళ్ళ పెంకయ్య కోతలు! కవ్వించే గిలిగింతలు!!

అమృతా ఫిలింస్ వారి పూర్తి వినోదభరిత చిత్రం!

యమ్. బాలయ్య కథ, సమర్పించు

ఈ నాటి బంధం ఏనాటిదో (కలర్)

నిర్మాత: కె. యస్. ఆర్. దాస్

నిర్మాతలు: అలపర్తి సూర్యనారాయణ, మన్నవ వెంకటరావు

శ్రీ ఫిలిమ్స్

మారింది జాతకం మారింది! మారాజయోగం పట్టింది! కోళ్ళెంకయ్యని కూతలు కూసినోళ్ళు... నాపల్లకి రేపు మోస్తారు!!

VEEKAY GEETHA

గుంటూరు జిల్లా: పి. ఎల్. గణపతిరావు అండ్ సుభద్రమ్మ, మచిలీపట్నం; పశ్చిమ గోదావరి జిల్లా: శ్రీ మహాలక్ష్మి ఫిలింస్, రాజమండ్రి; పశ్చిమ గోదావరి జిల్లా: గంగాధర పిక్చర్స్, ఏలూరు. రిలీజు త్రూ ఉషా పిక్చర్స్, ఏలూరు.

Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-520010. Editor: Nanduri Ramamohana Rao.